18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 03 నవంబర్ 2024 | పేజీలు 12

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రాకారోత్సవం మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల తో వేడుకగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణ లో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి మూలమూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత నరసింహ స్వామి వారి ఉత్సవమూ ర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీ సమేత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తదుపరి భాజ భజంత్రీలు నడుమ స్వామి వారిని ఆలయము చుట్టూ ప్రదక్షణలు జరిపారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి ప్రాకారోత్సవం జరిపి, తదనంతరం ఉత్సవమూర్తులను

మిగతా 02



## టీటీడీ నూతన చైర్మన్‌ను కలిసిన పరిటాల శ్రీరామ్

**అనంతపురం మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్‌గా నియమింపబడిన బి.ఆర్.నాయుడు ని హైదరాబాద్ లోని అయన కార్యాలయంలో గౌరవపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేసిన ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్. ఆయనకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛం అందించి ఆయన కు ప్రత్యేకంగా అభినందించారు.

## బాధిత కార్మికులకు ఉత్తమ చికిత్స అందిస్తున్నాం



### ఎలాంటి ఆందోళన వద్దు.

సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో తప్పులు జరిగి ఉంటే కఠిన చర్యలు తీసుకుంటాం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

**అనంతపురం మేజర్ న్యూస్**

శింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో ప్రమా దం జరిగి అస్వస్థత గురైన కార్మికులు అనంతపు రం నగరంలోని కిమ్స్ సవేరా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, శనివారం చికిత్స పొందుతున్న బాధిత కార్మికులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, పరామర్శిం చారు. కిమ్స్ సవేరాలో చికిత్స పొందుతున్న అనంతపురం సాయి నగర్ కు చెందిన నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మీనారాయణ, సారయ్య, హరినాథ్ బాబులను జిల్లా కలెక్టర్ పరామర్శిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ కార్మికులు ఎలాంటి భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స గురిం చి ఎలాంటి ఆందోళన వద్దని, యాజమాన్యం, ప్రభుత్వం నుంచి చికిత్సకు అయ్యే ఖర్చు భరించి ఉత్తమ చికిత్స అందిస్తామన్నారు. అనంతరం బాధిత కార్మికుల కుటుంబ సభ్యులతో మాట్లాడి కార్మికులకు నాణ్యమైన చికిత్స అందిస్తామని జిల్లా కలెక్టర్ భరోసా కల్పించారు. ఎలాంటి సమస్యలున్నా శింగనమల తహసీల్దార్ ఫోన్ నెంబర్ 9493188823 కు ఫోన్ చేయవచ్చుని, ఏమీ సమస్యలున్నా పరిష్కరించాలని తహసిల్దార్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సింగనమల మండల పరిధిలోని లోలూరు గ్రామం వద్దనున్న సప్తగిరి క్యాంపర్ పరిశ్రమలో శుక్రవారం ఒక రియాక్టర్ లో వెల్డింగ్ పనులు చేసేందుకు ఇద్దరు కిందకి దిగారన్నారు. తర్వాత వారికి ఊపిరితిత్తుల సమస్య వచ్చిందని

మిగతా 2లో



## ఆర్థికాభివృద్ధికి సూచిక రోడ్ల అభివృద్ధితోనే..

### రాష్ట్రవ్యాప్తంగా రూ.860కోట్లతో రోడ్లపై గుంతలు పూడ్చివేత

### రోడ్లపై గుంతలను పూడ్చివేతలోపాల్గొన్న మంత్రి యాదవ్

**ధర్మవరం, మేజర్ న్యూస్ :** దేశం కానీ రాష్ట్రం కానీ రహదా రులు అబివృద్ధి చెందినప్పుడే ఆ రాష్ట్రం లేదా దేశం యొక్క ఆర్థికాబివృద్ధికి సూచికగా నిలుస్తుందని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్లపై ఉన్నగుంతలను శనివా రం మంత్రిసత్యకుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చిలకం

మిగతా 3లో

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోండి

### జిల్లా ఎస్పీ పి.జగదీష్

పదవీ విరమణ పొందిన సి.సి.ఎస్ సి.ఐ నాగమణికు ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్**

పదవీ విరమణ పొందాక శేష జీవితాన్ని మం చి ఆరోగ్యంతో సుఖంగా గడపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన అనం తపురం సి.సి.ఎస్ సి.ఐ నాగమణికు ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ గారు ఘనంగా సన్మానం చేశారు. ఈసంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. సమాజం కోసం సి.ఐ సుదీర్ఘ కాలం పాటు సేవలందించి జీవితాలను పునీతం చేసుకున్నారన్నారు. ఈక్ర మంలో ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది అవార్డులు, రివార్డులు తీసుకోవడం హర్షణీయ మన్నారు. విధి నిర్వహణలో ఎన్నో ఒడిదుడుకు లు ఎదుర్కొని ఉద్యోగ బాధ్యతలను విజయవం తంగా ముగించడం ముదావహమన్నారు. పోలీసుశాఖలో చిన్న ఉద్యోగంతో జీవితం ప్రారంభించి సి.ఐ ఉద్యోగం

మిగతా 02

## గుంతల మయమైన రోడ్లకు మరమ్మతులు



### గ్రామీణ రోడ్ల కోసం రూ.18 కోట్లు

**అన్ని చెరువులకు నీరు నింపుతాం**

**సిజి ప్రాజెక్ట్ కాలువ పనుల నిర్మాణాలుపూర్తి చేస్తాం**

**రోడ్డు మరమ్మత్తు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**

**తనకల్లు, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిన్న పిలుపుమేరకు మండలంలో రోడ్ల మరమ్మతు పనులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగు తుంది. శనివారం మండల పరిధిలోని కొక్కం టి క్రాస్ నుండి అమడగూరు రోడ్డు వరకు, చీకటిమాని పల్లి నుండి సిజి ప్రాజెక్టు వరకు రోడ్డు, బాలసముద్రం రోడ్డు మరమ్మత్తు పనులకు కదిరి శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్, జిల్లా అధ్యక్షు డు అంజనప్ప భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లా డుతూరాష్ట్రంలో గత ఐదు సంవత్స రాలలో వైకాపా ప్రభుత్వం గ్రామీణ రోడ్లను గం తలా మయమయ్యా యన్నారు. ఒక గంపడు మట్టి వేసిన పాపను పోలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 120 రోజుల లోని రాష్ట్రం ఆర్థిక ఇబ్బం దుల్లో ఉన్న ప్పటికీ సూపర్ సిక్స్ పథకాల అమలకు శ్రీకారం చెప్పిందన్నా రు. గత ప్రభుత్వ అరాచక, నిరంకుశ పాలనకు బుద్ధి చెప్పే బాధ్యత తీసుకున్నా మన్నారు. మండలాల్లో జరిగిన అరాచకాలను వెలికి తీసి ప్రజలకు వాటిని

మిగతా 03



## కార్తీక మాసం మొదటి శనివారం సందర్భంగా మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో కార్తీక మాస మొదటి శనివారం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి స్వామివారికి సుప్రభాతతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, మహా పుష్పలంకరణ, మహా నివేదన, తదితర ప్రత్యేక, విశేషమైన పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్యమండలి సభ్యుడు పవన్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

## రైఫెల్ షూటింగ్‌లో సత్తా చాటిన అనంతపురం విద్యార్థులు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాజమండ్రిలో జరిగిన 68వ స్కూల్ గేమ్స్ రైఫెల్ షూటింగ్ కాంపిటీషన్ విభాగంలో అనంతపురం విద్యార్థులు ప్రతిభ కనపరిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించారు. ఇందులో అండర్ 14 గర్ల్స్ పిస్టల్ విభాగం లో ధాత్రి శివాని, ఓపెన్ సైట్ రైఫిల్ బాయ్స్ విభాగంలో థీక్షన్ సాయి3 వ స్థానాలో నిలిచి బ్రాంజ్ మెడల్, అండర్ 17 గర్ల్స్ విభాగంలో గురు ప్రవల్లిక, అండర్ 19 గర్ల్స్ విభాగంలో మల్లికభాయ్ అండర్ /19 బాయ్స్ లో అఖిల్ బ్రాంజ్ సాదించి డిసెంబర్ 24 భోపాల్ జరగబోయే నేషనల్ కంపిటేషన్ కు ఎంపిక అయినటు కోచ్ శ్రీకాంత్ తెలిపారు. శనివారం డీఈవో ప్రసాద్ బాబు స్కూల్ గేమ్స్ సెక్రెటరీ సుగుణమ్మ, వేణుగోపాల్ వీరిని అభినందించారు. ధాత్రీ శివానీ ( అండర్/14 పిస్టల్ ) బ్రాంజ్ తీక్షన్ సాయి ( అండర్ 14 ఓపెన్ సైట్ రైఫిల్) బ్రాంజ్ గురు ప్రవల్లిక ( అండర్/17 రైఫిల్ ) మల్లికా భాయ్ ( అండర్/19 రైఫిల్) అఖిల్ ( అండర్ 19 రైఫిల్ ) ప్రతిభ కనబరిచిన వారిని అభినందించారు.

## బాధిత కార్మికులకు ఉత్తమ చికిత్స అందిస్తున్నాం



▸▸ మొదటి పేజీ తరువాయి

రిపోర్ట్ చేయడం జరిగిందన్నారు. 6 మందిలో మధ్యాహ్ననికి ఒకరు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారని, నాగేంద్ర ప్రసాద్, కృష్ణ, లక్ష్మీనారా యణ, సారయ్య, హరినాథ్ బాబులు ఐదుగురు ప్రస్తుతానికి సవేరా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. అందులో ఇద్దరు ఐసీయూలో ఉంటే, మరో ముగ్గురిని సాధారణ వార్డుకు మార్చడం జరిగిందన్నారు. ప్రస్తుతానికి ఎవరికీ కూడా ప్రాణహాని లేదని, సాధారణ వార్డులో ఉన్న ముగ్గురిని పరిశీలనలో పెట్టి తర్వాత డిశ్చార్జ్ చేయడం జరుగుతుందని, ఐసీయూలో ఉన్న ఇద్దరినీ సాయంత్రం వరకు తనిఖీ చేసి రెండు, మూడు రోజుల్లో డిస్చార్జ్ చేస్తారని డాక్టర్లు తెలిపారన్నారు. తహసిల్దార్ ఇచ్చిన ప్రాథమిక నివేదికను చూస్తే రియాక్టర్ లోకి దిగి పరికరాలను నిర్వహించాలంటే సేఫ్టీ ఆఫీసర్ ఉండాలని, సేఫ్టీ అధికారితో క్లియరెన్స్ తీసుకొని రియాక్టర్ లోకి దిగి పని చేయాలని, అది జరిగిందా లేదా అనేది చూడాలని, తప్పులు కనబడితే ఖచ్చితంగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తాను, జిల్లా ఎస్పీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి బాధితులకు ఉత్తమ చికిత్స అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. బాధితుల ఆరోగ్య పరిస్థితిపై నాలుగు గంటలకు ఒకసారి ఎప్పటికప్పుడు బులిటెన్ ని విడుదల చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. బాధితుల కుటుంబ సభ్యులకి ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 4:30 గంటలకు బాధితుల ఆరోగ్య పరిస్థితి డాక్టర్లు పరిస్థితి వివరించాలని తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సుజాత, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్లు బ్రహ్మయ్య, హరికుమార్, పరిశ్రమల శాఖ జిఎం శ్రీధర్, ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ కేశవులు, కిమ్స్ సవేరా సూపరింటెండెంట్ హబీబ్ రాజా, క్రిటికల్ కేర్ డాక్టర్లు రవిశంకర్, చంద్రశేఖర్, సీఈవో పీఎస్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# బాగా చదివి ఉన్నత స్థానాలు అధిరోహించండి

జిల్లా ఎస్పీ పి.జగదీష్

**50 మంది హెూంగార్డుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బాగా చదివి ఉన్నత స్థానాలు అధిరోహించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలు, కలలు నెరవేర్చాలని కోరారు. జిల్లాకు చెందిన హెూంగార్డుల పిల్లల చదువులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర డి.జి.పి ద్వారకా తిరుమల రావు ఉత్తర్వు లు మేరకు ప్రతిభా పురస్కారాలు (మెరిట్ స్కాలర్ షిప్పులను) జిల్లా ఎస్పీ శనివారం అందజేశారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి జిల్లాకు చెందిన 50 మంది పోలీసు పిల్లలకు రూ. 2.17 లక్షల విలువ చేసే మెరిట్ స్కాలర్ షిప్పులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్పీ గారు ప్రసంగించారు. తల్లిదండ్రుల పెంపకం, సహవాసంతో క్యారెక్టర్ నిర్ణయిస్తాయి. ఆత్మ విశ్వాసంతో ముందుకెళితే ఏదీ అసాధ్యం కాదు. ప్రస్తుత పరిస్థితుల్లో మంచి చెడులు మనపక్కనే ఉంటాయి. ఎంచుకోవడంలోని మన భవిష్యత్తు ఆధారపడి ఉంటాయి. అభివృద్ధి, భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంటుందన్నారు. పదవ తరగతి, ఇంటర్ , డిగ్రీ, బీటెక్, ఎంసిఏ, తదితర చదువుల్లో రాణించిన హెూంగార్డుల పిల్లలు ఒక్కొక్కరికి రూ.2 వేల నుండీ రూ. 10వేల వరకు అందజేశారు. అనంతరం.. 50 మంది హెూంగార్డుల పిల్లలకు ప్రతిభా పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వ ర్లు, సి.ఐలు ధరణీ కిశోర్, క్రాంతికుమార్ , రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, హేమంత్ కుమార్, శేఖర్, రఘుప్రసాద్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ రాముడు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్ , ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , లక్ష్మినారాయణ, ఆనంద్ లు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది మరియు హెూంగార్డుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి విగ్రహ ఆవిష్కరణలో యాడికి వాల్మీకి సంఘం సభ్యులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండలంలోని వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శనివారం పెద్ద ఎత్తున వాల్మీకి సంఘం సభ్యులు వాల్మీకి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. కర్నూలు జిల్లా బోయవాళ్ళపల్లి గ్రామంలో శనివారం పెద్ద ఎత్తున పాల్గొన్న వాల్మీకి సంఘం సభ్యులు వాల్మీకి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు. వాల్మీకి గుహలు సమీపంలో వాల్మీకి విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు వాల్మీకి శివయ్య, వాల్మీకి తిమ్మప్ప, వాల్మీకి సుబ్బయ్య, వాల్మీకి వంశీ, వాల్మీకి సుధాకర్, వాల్మీకి రామాంజనేయులు, వాల్మీకి విశ్వనాథ్ తదితర వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కలిసిన లేపాక్షి ఆలయ చైర్మన్



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** లేపాక్షి శ్రీ దుర్గా పాపనా శశ్వర వీరభద్ర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్ స్వామి దీపావళి పండుగను పురస్కరించుకొని సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎన్ చేతన్ ,ఎస్పి వి రత్న ఐపీఎస్ కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తా



**లేపాక్షి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పాత లేపాక్షికి చెందిన జి శ్యాం ప్రసాద్ రెడ్డి పంచాయతీ కార్యాలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతు సహాయముగా 25వేల రూపాయలు కమిటీ సభ్యులకు అందజేశారు. నిర్మాణం పూర్తి అయ్యే దశలో తనవంతు జ్ఞాపకంగా సామాగ్రిని కూడా అందజేస్తారని తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## బెలుగుప్ప తాండాలో దీపావళి పండుగలో భాగంగా దుర్గాదేవి గ్రామోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాండా గ్రామంలో దీపావళి పండుగలో భాగంగా శనివారం దుర్గాదేవి గ్రామోత్సవం నిర్వహించారు. బెలుగుప్ప తాండా గ్రామంలో శ్రీ దుర్గా దేవి దేవాలయంలో దుర్గాదేవికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి దేవి విగ్రహానికి పూలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కలిగించారు. అనంతరం పూలతో ప్రత్యేకంగా అలంకరించిన ఎద్దుల బండిలో దుర్గాదేవి చిత్రపటాన్ని ఉంచి పురవీధుల గుండా మేళతాళాలతో డిజె సాంగ్‌లతో యువతి, యువకులు గిరిజన నృత్యాలు చేసుకుంటూ ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రాకారోత్సవం

▸▸ మొదటి పేజీ తరువాయి

భక్తుల దర్శనార్థం ఆలయ ముఖమండపంలో కొలువుదీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండు రావ్, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, నరసింహులు, దండా వెంకటేశులు, నాగేంద్ర, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించకుండా జాగ్రత్తలు తీసుకోండి

▸▸ మొదటి పేజీ తరువాయి

వరకు ఎదగడం హర్షణీయమన్నారు. పదవీ విరమణ పొందాక అందాల్సిన ప్రయోజనాలైన పెన్షన్ , భద్రత, జి.పి.ఎఫ్ , తదితరాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. శేష జీవితంలో కూడా ఉల్లాసంగా జీవించేలా వాకింగ్ , తదితర అలవాట్లను పాటించాలన్నారు. అనంతరం పదవీ విరమణ పొందిన సి.ఐ దంపతులకు సన్మానం చేశారు. పూలమాలలు వేసి శాలువాతో సత్కరించారు. బహుమానాలు అందజేసి శేష జీవితం సుఖంగా, ఆనందంగా గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, సి.ఐలు ధరణీ కిశోర్, క్రాంతికుమార్ , రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, హేమంత్ కుమార్ , శేఖర్, రఘుప్రసాద్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ రాముడు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, ఆనంద్ లు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది మరియు పదవీ విరమణ పొందిన సి.ఐ కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## శ్రీ బుగ్గ రామలింగేశ్వరునికి ప్రారంభమైన ప్రత్యేక పూజలు



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** తాడిపత్రి పట్టణంలోని పెన్నా నది ఒడ్డున వెలిసిన పురాతనమైన బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాస పురస్కరించుకొని బుగ్గ రామలింగేశ్వరునికి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. శివునికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలోశ్రీ బుగ్గ రామలింగేశ్వరునికి కార్తీక మాస మహెూత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సరికొత్తగా ముస్తాబు చేశారు.సోమవారం 4వ తేదీ సహస్ర లింగార్చన, 11వ తేదీ అష్టోత్తర శతకలాభిషేకం, 15న కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆకాశ దీపోత్సవం,జ్వాలాతోరణం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు, 18 న కేదారేశ్వర నోములు,25న కార్తీక దీపోత్సవం, 29న లక్ష బిల్వార్చన, 1వ తేదీన భస్మాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఆర్థికాభివృద్ధికి సూచిక రోడ్ల అభివృద్ధితోనే..

▸▸ మొదటి పేజీ తరువాయి

మధుసూదన్రెడ్డి, అనంతపురం బీజేపీ అధ్యక్షుడు సంధిరెడ్డి శ్రీనివాసులతో కలిసి పూడ్చారు. అనంతరం మంత్రి సత్యకుమార్యాదవ్ మాట్లాడుతూ.. అపార అను భవం కల సీఎం చంద్రబాబునాయుడు రోడ్ల అబివృద్ధికి శ్రీకారం చుట్టడ మే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా రూ.860కోట్లు కేటాయించడం శుభపరిణామ మన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే రవాణా సౌకర్యం సక్రమంగా ఉండటం వల్లనే సాధ్యమవుతుందన్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు, డిప్యూటీ సీఎం పవన్కల్యాణ్ ఆలోచించడం వల్లనే రహదారులకు మహర్దశ ఏర్పడుతోందన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా రూ.2.90 కోట్ల నిదులతో రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చడం జరుగుతుందన్నారు. వాజ్పేయ్ ప్రభుత్వం నుంచే రోడ్ల అభివృ ద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. గత జగన్ ప్రభుత్వహయాంలో రోడ్ల అభివృద్ధి పూర్తిగా నిర్వీర్యం కావడంతో రాష్ట్రం ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిందన్నారు. బీజేపీ ప్రభుత్వ హయాంలో హైవేల నిర్మాణం కొనసాగించడం వల్ల దేశంలో పారిశ్రామికఅభివృద్ధి జరగడానికి తోడ్పాటు అందిం చనట్టు అయిందన్నారు. దేశవ్యాప్తంగా 65వేల కిలోమీటర్లు హైవేలు నిర్మించిన ఘనత కూడా ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కిందన్నారు. జాన్ కెనడీ చెప్పినట్టు ఎక్కడైతే రహదారులు అద్భుతంగా నిర్మిస్తారో ఆ ప్రాంతం పారిశ్రామకంగా రవాణా పరంగా అభివృద్ధిచెందడం ద్వారా ఆర్థికంగా మొదటి స్థానంలో ఉంటోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమం త్రి తరువాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఎంతో అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయ డు నాయకత్వంలో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో గుంతలు పూడ్చిన తరువాత అద్భుత మైన రహదారులను తీర్చిదిద్దడానికి చంద్రబాబునాయ డు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుం దన్నారు.ఇప్పటికే సూపర్ సిక్స్ అమలు పథకంలోబాగంగా రేషన్కార్డు గల ప్రతి ఇంటికి ఉచితగ్యాస్ కనెక్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటి ద్వారా ఏడాదికి దాదాపు రూ.2400 కోట్లుకూటమి ప్రభుత్వం పేదల కోసం భరిస్తుందన్నారు. రాష్ట్రానికి పరిశ్రమల ను తీసుకువచ్చి తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పించడానికి నిర్విరామ కృషిచేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిలేటి, గుడిపాటి కిశోర్, బీజేపీ నాయకులు కోటి సూర్యప్రకాశ్ బాబు, గొద్దుమర్రి ఆదినారాయణ యాదవ్, హరీశ్, సాకే ఓబుళేశు, చంద్రశేఖర్, జింకా రామాంజినేయలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం పట్టివేత

-12 క్వార్టర్ బాటిళ్ల స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడి పత్రి మండల పరిధిలో పలు చోట్ల ఎక్సేంజ్ పోలీసులు శనివా రం దాడులు నిర్వహించారు. దాడుల్లో భాగంగా తాడిపత్రి, బుగ్గ రహదారి లో ఆలూరు రోడ్డు క్రాస్ వద్ద అక్రమ మద్యం నికి పాల్పడుతున్న దూదేకుల రాజమ్మ అనే మహిళ ను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 12 హై వాట్స్ క్వాటర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ గడ్డం నాయుడు తెలిపారు.

## గుంతల మయమైన రోడ్లకు మరమ్మతులు

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలిపి ఎవరు ఏం చేశారో చూపాలన్నారు. రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వము నుండి నిధులు మంజూరు చేయించుకొచ్చారని త్వరలోనే హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభమవు తాయన్నారు. మండలంలో సిజి ప్రాజెక్టు కాల్వ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు.అన్ని చెరువులకు నీటిని నింపే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఎన్నిక హామీలైన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా నిరుద్యోగులకు మెగాడీఎస్సీ, పింఛన్ పెంపు, ఉచిత సిలిండర్, అన్న క్యాంటీన్, త్వరలోనే ఉచిత బస్సు ప్రయాణం ఇలా అన్ని హామీలను తీర్చిన ప్రభుత్వం మాది అన్నారు. గ్రామీణ రహదారుల మరమ్మతుల కోసం నియోజకవర్గానికి 18 కోట్ల రూపాయలు మంజూరయ్యా యన్నారు. కదిరి ప్రాంతం నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగు లు యువకులు వలస బాట పడుతున్నారని అలాంటి కష్టాలకు తెలుగుదేశం ప్రభుత్వం త్వరలోనే సమాధానం చెప్పబోతుందన్నారు. ఎందరికో ఉపాధి కలిగించే మహత్తర కార్యక్రమాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. మన నియోజకవ ర్గానికి 300 గోకులాలు అవసరం ఉన్నట్టు తెలిసిందని,సజావుగా జరిగేలా చూస్తామ న్నారు..ఈ కార్యక్రమంలో ఆర్అండ్బి డిఈ గిరి, జేఈ గౌతమి, కాంట్రాక్టర్ రామకృష్ణ, వర్క్ ఇంచార్జ్ ఆది నారాయణ, తెలుగు దేశం పార్టీ



జిల్లా అధ్యక్షుడు అంజినప్ప, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు, మల్లెపూల రవి, జనసేన నాయకులు కొట్టి కుమార్, సర్పంచ్ మూడేకాంతమ్మ, పబ్బితి నాగేంద్రప్రసాద్, దుగినేపల్లి శ్రీధర్ రెడ్డి, మధుకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, వాల్మీకి అశోక్, పులి కంటి నరసింహులు, మాజీ ఎంపిటిసి రమణ, ఉత్తన్న నాయక్, శ్రీరాములు నాయక్, శివరాం హరినాయక్, వెంకటరమణ, తిమ్మరాజు, శ్రీనివాసులు, కిషోర్, అఖిల్, మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ చిన్నప్ప,వి. రమణ, చంద్రప్ప, తిమ్మప్ప, వెంకటనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపల్లి విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్లో భాగం గా వాలీబాల్ పోటీలు జూనియర్ కళాశాల అనంతపురం నందు శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో ఎం రవితేజ 8వ తరగతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ గుండ్లపల్లిలో చదువుతున్న విద్యార్థి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి శేషగిరి, వ్యాయామ ఉపాధ్యాయులు జి రాఘవేంద్ర తెలియజేశారు. రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించిన విద్యార్థి రవితేజను పాఠశాల ఉపాధ్యాయులు గోవర్ధన్, గిరిధర్, నాగభూషణం, షాజహాన్, రామ్మోహన్ రెడ్డి, నరసింహులు అభినందించారు.

### శ్రీ చిక్కణ్ణేశ్వరస్వామికి వెండి రుద్రాక్ష మాల వెండి తొడుగుతో చేసిన శంకు బహుకరించిన పోలేపల్లి తేజస్విని రవికిరణ్ దంపతులు

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రానికి చెందిన సప్తగిరి హార్డ్వేర్ బంధువులు రాయదుర్గం వాస్తవ్యులు (బెంగళూరు) పోలేపల్లి తేజశ్వి పోలేపల్లి రవి కిరణ్ దంపతులు కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ చిక్కనేశ్వర స్వామికి వెండి రుద్రాక్ష మాల మరియు వెండి తొడుగు గల శంఖం శ్రీ చిక్కణ్ణేశ్వరస్వామి గుడికి కానుకగా శనివారం రోజు ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మ్రొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పోలేపల్లి రవి కిరణ్ మాట్లాడుతూ కనేకల్లు లో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి అలా మహిమ గల దైవం అని ఈ చరిత్ర గల ఈ శివలింగం చాలా పురాతనమైనదని ఎందరో మహానుభావులు గొప్ప గొప్ప విద్వాంసులు పూజలు నిర్వహించిన ఈ శివలింగానికి పూజల చేయడం మా అదృష్టం అన్నారు.



## చోళ సముద్రంలో పంటల క్షేత్రస్థాయి దినోత్సవం



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామానికి సంబంధించిన రైతు దేవకమ్మ,బాల సుంకన్న చిరుధాన్యాలు ఐదు ఎకరాలు సద్ద కంది పంటల చైత్ర స్థాయి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ క్షేత్రస్థాయి దినోత్సవానికి కూడేరు మండలానికి సంబంధించి 156 మంది రైతులు హాజరు కావడం జరిగింది. సెంట్రల్ ఆఫీస్ నుండి ఎస్ ఎల్ డి ఎల్ కో ఆర్డినేటర్ రుద్రయ్య ముఖ్య అతిథిగా హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని చోళ సముద్రం గ్రామ సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. క్షేత్రస్థాయి దినోత్సవంలో రైతులు వారి యొక్క అనుభవాలను పంచుకోవడం జరిగింద్ని రసాయన వ్యవసాయంలో ఎదుర్కొన్న ఇబ్బందులు గురించి పెట్టుబడుల వల్ల తప్పులు చేసి ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అందరికీ అవగాహన అయ్యే విధానం చర్చించడం జరిగింది. అదే విధంగా ప్రకృతి వ్యవసాయం చేసుకోవడం వల్ల పెట్టుబడులు తగ్గి మిశ్రమ ఆహార పంటల వల్ల పంట దిగుబడులు పెరిగి భూమి సారవంతమవుతుందని రైతులకు తెలియజేయడం, ప్రకృతి వ్యవసాయ రైతుల అనుభవాలు గురించి రైతులతోనే మాట్లాడించడం జరిగింద్ని రుద్రయ్య మాట్లాడుతూ ఒకే పంట వేసుకోవడం వల్ల వాటి వల్ల కలిగే అనర్థాలు, మిశ్రమ పంటలు వేసుకోవడం వల్ల రసాయన వ్యవసాయంలో జరిగే అనర్థాలు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వాటి నుండి కలిగే లాభాలను చిరుధాన్యాల సాగు వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపారు. రసాయన వ్యవసాయంలో జరిగే అనర్థాలు చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి క్షేత్రస్థాయిలో పొలంలోకి వెళ్లి రైతులకు చిరుధాన్యాల పంటను చూపించడం జరిగింది. మండల టీం లీడర్ శివమ్మ చిరుధాన్యాల ప్రాముఖ్యత పంటల ఆవశ్యకత గురించి ఏఎఫ్ ఎకాలజీ సంస్థ అమలు చేసే కార్యక్రమాలు వినియోగించుకొని రైతులందరూ అభివృద్ధి పథంలో నడవాలని మరియు ఎస్ఎంజి గ్రూపులోని సంఘ నిధి యొక్క ఉపయోగాలు పొదుపులు అప్పులు రివాల్వింగ్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది అమ్మయ్య వనజ, అనిత, మల్లికార్జున మోహన్ బాబు, నారాయణ స్వామి, మహిళా రైతులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### ఉపాధి హామీ కూలీలకు వంద రోజులు పనులు కల్పిస్తాం...

## పనులకు రండి : ఎంపీడీవో కుల్లాయి స్వామి



**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండలం అరవకూరు గ్రామపంచాయతీ నందు శనివారం ఎంపీడీవో కుల్లాయి స్వామి గ్రామసభ నిర్వహిం చారు. ఉపాధి కూలీలకు వందరోజుల పనులు కల్పిస్తా ము పనులకు రండి అని ఉపాధి కూలీలను కోరారు. హార్టికల్చర్, బండ్ ప్లాంటేషన్, రూఫ్ హార్వెస్టింగ్, ఫారం పొండు, వ్యక్తిగత సోక్ పిట్స్, కమ్యూనిటీ సోక్ పిట్స్, కోళ్ల షెడ్స్, స్ట్రగ్ద్ ట్రెంచెస్, అన్ని రకాల ప్లాంటేషన్ పనులకు పనులు కల్పిస్తాము అని గ్రామ సభలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఏపీఓ తులసి ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, మరియు అరవకూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గ్రామాలలో కార్టన్ సెర్చ్ నిర్వహించిన రూరల్ పోలీసులు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గ్రామాలలో తాడిపత్రి రూరల్ పోలీసులు కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఇందులో భాగంగా బ్రాహ్మణ పల్లి గ్రా మంలో శనివారం తెల్లవారుజా మున సిఐ శివ గంగాధర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి అనుమానితుల ఇళ్లల్లో తనిఖీలు చేపట్టారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ ఘర్షణల కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చ రించారు. ప్రశాంత వాతావరణంలో జీవితాలు గడపాలని ఆయన కోరారు.



**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice.**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 147/2024-25/EE/TO to 151/2024-25/EE/TO/General |
| 2. | Scope of Work | Laying of CC Patches |
| 3. | No. of works | 4 Nos |
| 4. | Estimate Cost Ranging | Rs. 1.10 to 8.00 Lakhs |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

**Commissioner**
**Municipal Corporation**
**ANANTAPURAMU.**

## పురాతన ప్రింటింగ్ ప్రెస్‌ను సందర్శించిన ఆర్డిటి ఫుట్బాల్ కోఆర్డినేటర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** దేశంలోనే అత్యంత పురాతనమైన ప్రింటింగ్ ప్రెస్‌ను ఆర్డిటి ఫుట్బాల్ కోఆర్డినేటర్ దాదా ఖలేందర్ తన కుటుంబంతో సందర్శించారు. తమిళనాడు రాజధాని చెన్నై కేంద్రంలో ఉన్న మ్యూజియంలో దీనిని భద్రపరిచారు. దీంతో మ్యూజియంను సందర్శించి అత్యంత పురాతనమైన ప్రింటింగ్ ప్రెస్ విశేషాల గురించి తెలుసుకున్నారు.

## లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో ప్రభంజనం సృష్టించబోతున్న చైతన్య ఆణిముత్యాలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శ్రీ చైతన్య సీబీఎస్ఈ పాఠశాలలోని ప్రైమరీ విద్యార్థులు ప్రపంచ రికార్డు సృష్టించబోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనంతపురం జిల్లాలో అత్యధికంగా మాస్టర్ మైండ్స్ ప్రోగ్రాం లో 22 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కోఆర్డినేటర్ ద్వారా ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. నవంబర్ 6న మ్యాథమెటిక్స్ 668 ఫార్ములాలను ప్రపంచ రికార్డులో మొదటిసారిగా అనంతపురం జిల్లా శ్రీ చైతన్య పాఠశాల నుంచి పాల్గొనడం సంతోషంగా ఉందని ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. విద్యార్థులలో మేధాశక్తి పెంపొందించడానికి 2017లో దేశాలు వాటి రాజధానులను, 2021లో రసాయనాలు వాటి శాస్త్రీయ నామాలను, 2023లో నూరు నిమిషాలలో నూరు మ్యాథమెటిక్స్ టేబుల్స్ కు సంబంధించిన ప్రపంచ రికార్డు సాధించామని, ఈ సంవత్సరము 668 ఫార్ములాలకు సంబంధించిన ప్రపంచ రికార్డు కోసం విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని శ్రీ చైతన్య సీబీఎస్సీ పాఠశాల ప్రైమరీ కోఆర్డినేటర్స్ సౌజన్య, రోజా రాణి తెలిపారు. సంవత్సర కాలం పాటు ఉపాధ్యాయులు అందించిన శిక్షణలో పూర్తిచేసుకుని విద్యార్థులు సిద్ధంగా ఉండడం ఆనందకరమని వైస్ ప్రిన్సిపల్ కరిముల్లా తెలిపారు. శిక్షణను అందించిన అధ్యాపకులకు పాఠశాల యాజమాన్యానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

భక్తుల మనోభావాలు పరిగణలోనికి తీసుకొని...

## నూతన బ్రహ్మరథం తయారీకి చర్యలు

**దేవాదాయ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస ప్రసాద్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నూతన బ్రహ్మరథం భక్తుల మనోభావాలతో ముడిపడి ఉందని, అనుభవం, నైపుణ్యం కలిగి పరిణితి చెందిన నిపుణుల చేత రథం తయారీ పనులు పూర్తి చేయడం దేవదాయ శాఖ బాధ్యతగా ఆ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. ఇంజనీర్ శ్రీనివాస్ ప్రసాద్ శనివారం ఆలయ అధికారి సాకే రమేష్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యులు, కాంట్రాక్టర్ గౌతంరెడ్డి తో కలిసి నూతన రథం నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంతకు మునుపు జరిగిన రథం తయారీ పనులపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. దశాబ్దాల కాలం భవిష్యత్తు తరాలకు గుర్తుండి పోయేలా నూతన బ్రహ్మ రథం తయారీ జరగాలని ఇంజనీర్ శ్రీనివాస్ ప్రసాద్ ఆకాంక్షించారు. దశాబ్దాల పాటు నిలిచి ఉండేలా నూతన రథం ఏర్పాటు జరగాలన్నది భక్తుల ప్రగాఢ విశ్వాసంగా గుర్తు చేశారు. బ్రహ్మరథం తయారీపై లక్షలాది మంది భక్తుల మనోభావాలు ముడిపడి ఉన్నాయని తెలిపారు. ముందుగా ఎవరైనా నిపుణులైన ఆచార్యులు రథం నమూనా చిత్రీకరించి దేవదాయ శాఖకు పంపాలన్నారు. వాటిని దేవదాయ శాఖ ఇంజనీరింగ్ స్తపతి పరిశీలించి ఎంపిక చేస్తారని గుర్తు చేశారు. ఎంపిక చేసిన నమూన రథం తయారు చేసిన ఆచార్యులకు బ్రహ్మరథం తయారీ బాధ్యతలు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇవ్వనున్నట్లు తెలిపారు. దేవదాయ శాఖ ఆమోదం మేరకు నిపుణులైన ఆచారి చేత నూతన రథం తయారీ పనులకు అనుమతులు ఇవ్వనున్నట్లు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస ప్రసాద్ వెల్లడించారు.

ఐ డోంట్ కేర్..

# మరింత రోడ్డును ఆక్రమిస్తా



**ధర్మవరం మేజర్ న్యూస్:**

వైసీపీ ప్రభుత్వం ఓడిపోయి దాదాపు ఐదునెలలు దాటినా ఇంకా ఆ నాయకులు అధికార భ్రమలో ఉన్నట్టు ఉంది. ఇప్పటికే పేదల స్థలాలను ఆక్రమించుకుని స్వాహ చేయగా ప్రస్తుతం ఏకంగా అది చాలదన్నట్లు రోడ్లను సైతం వదలడంలేదు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ మాజీ కౌన్సిలర్ ఏకంగా రోడ్డును ఆక్రమించి బండలు పాతేశారు. రోడ్డును ఆక్రమిం చడం తగదని వీటిని తక్షణమే తొలగించుకోవాలని మున్సిపల్ సిబ్బంది అక్కడికి వెళ్లి సదరు మాజీ కౌన్సిలర్కు సూచిస్తే అతను ఏకంగా మున్సిపల్ టీపీఓతో పాటు సిబ్బందిపై తీవ్రస్థాయిలో హెచ్చరిస్తూ చిందులు తొక్కారు. అక్రమాలను ప్రశ్నించినందుకు అధికారులనే బెదిరించడం పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్, ప్రస్తుత వైసీపీ కార్యకర్త రామయ్య అనే వ్యక్తి ఏకంగా తనకున్న స్థలంతో పాటు డ్రైనేజీని ఆక్రమించడమేకాక మరింత రోడ్డును ఆక్రమించి చుట్టు బండలు పాతేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ టీపీఓతోపాటు సిబ్బంది అక్కడికి వెళ్లి పరిశీలించగా డ్రైనేజీతోపాటు రోడ్డును సైతం అక్రమించినట్టు నిర్ధారించారు. ఆక్రమించిన స్థలాన్ని తొలగించుకోవాలని మున్సిపల్ టౌన్నింగ్ విభాగపు అదికారి, సిబ్బంది రామయ్యకు సూచించారు. అయితే రోడ్డంతా ఆక్రమిస్తాను ఎవరు ఏమిచేసుకుం టారో చేసుకోండి ఎక్కువ మాట్లాడితే మీపైనే కాదు మీ కమిషనర్పైనే కూడా

### ఎవరైనా బండలు తొలగించడానికి ప్రయత్నిస్తే..

**మున్సిపల్ సిబ్బందే కాదు.. కమిషనర్ పైనా ఎస్సీఎస్టీకేసు పెడతా..**

**సిబ్బంది పై చిందులు తొక్కిన వైసీపీకిచెందిన మాజీ కౌన్సిలర్ రామయ్య**



ఎస్సీ, ఏస్టీ కేసు పెట్టిస్తా నేనంటే ఏమనుకున్నారు జాగ్రత్త అంటూ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఒకానొక సందర్భంలో భౌతిక దాడులకు ఎక్కడ పాల్పడుతారో నని భయపడిన సిబ్బంది అక్కడి నుంచి వెళ్లిపోక తప్పడం లేదు. అధికారం లేకపోయిన వైసీపీ నాయకుల ఆగడాలకు ధర్మవరంలో హద్దుపద్దు లేకుండాపోతోంది. ఏకంగా ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పైనే చిందులు తొక్కి వారిపై నానా బూతులు తిట్టడం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అదికారం కోల్పోయిన వైసీపీ అక్రమాలు, దౌర్జన్యాలు ఆగలేదంటే అదికారంలో ఉన్నప్పుడు ఏ స్థాయిలో అవినీతి, అక్రమాలకు దౌర్జన్యాలకు పాల్పడి ఉంటారోనన్నది స్పష్టమవుతోంది. గత ఐదేళ్లకాలంలో ప్రభుత్వ భూములపై పూర్తిగా విచారిస్తే కానీ వైసీపీ నాయకుల అవినీతి, అక్రమాలు బయటపడే పరిస్థితిలేకపోలేదన్నారు. ఇలాం టి వారి ఆక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడటం వాటిని నిరోదించాల్సిన అప్పటి ప్రజాప్రతినిది కేతిరెడ్డి చూసిచూడనట్లు వ్యవహరించడం వల్లనే ఆయన ఓటమి కారణమైందని పట్టణ వాసులు పేర్కొంటున్నారు. ఏ ప్రభుత్వమైన అక్రమార్కులను అరికడితే ఓటర్లు కూడా సానూకూలంగా వ్యవహరించే అవకాశం ఉంటుందని పట్టణ వాసులు పేర్కొంటున్నారు.

### టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏమంటున్నారంటే..

లక్ష్మీచెన్నకేశవపురం సర్కిల్లో మేడాపురం రోడ్డు పక్కన ఉన్న డ్రైనేజీతోపాటు బారీఎత్తున రోడ్డును సైతం ఆక్రమి ంచి ఎవరు బండలు పాతుతున్నారన్న విషయాన్ని తెలుసుకుని అక్కడికి వెళ్లాం. అక్కడికివెళ్లి చూడగా మాజీ కౌన్సిలర్ రామయ్య యదేచ్ఛగా రోడ్డు అక్రమణలకు పాల్పడుతున్నట్టు నిర్ధారించి వాటిని తొలగించుకోవాలని సూచించారు. అందుకు మాపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తూ మమ్మలను ఇష్టారాజ్యంగా తిట్టి తాను రోడ్డునే కాదు ఇంకా ఆక్రమిస్తా ఎక్కువ మాట్లాడితే మీపైనే కాదు మీ కమిషనర్పై కూడా ఎస్సీ ఎస్టీ కేసు పెడతానంటూ బయపెట్టాడు. ఇక్కడ జరిగిన విషయాన్ని సోమవారం కమిషనర్ దృష్టికి తీసుకెళ్తాం. ఆయన ఆదేశాల మేరకు ఏం చేయాలన్నది నిర్ణయిస్తాం.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో

## మలేరియా సబ్ యూనిట్ అధికారుల రివ్యూ నిర్వహణ

**ఇన్చార్జి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము నందు ఉమ్మడి అనంతపురం జిల్లా సబ్ యూనిట్ అధికారుల నెలవారి రివ్యూ సమావేశము జిల్లా మలేరియా అధికారి ఓబులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ఇంచార్జ్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సుజాత హాజరైనారు. ఈ సందర్భంగా డి ఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ సబ్ యూనిట్ అధికారులందరూ మలేరియా డెంగు వ్యాధుల నియంత్రణకు అవసరమైన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సూపర్వైజరి సిబ్బంది, పంచాయితీ అధికారుల సహాయ సహకారాలతో దోమల పెరుగుదలను అరికట్టడం ద్వారా మలేరియా డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులను నియంత్రించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఓబులు మాట్లాడుతూ కేసులు నమోదైన ప్రాంతాలలో పైరిత్రం లేదా సైఫనోత్రిన్ అనే మందును( ఐ ఎస్ ఎస్ )ఇండోర్ స్పేస్ స్ప్రే ఇంటి లోపలి భాగంలో దోమలు దాగి ఉండే ప్రదేశాలలో బాగా పిచికారి చేసినట్లయితే పెద్ద దోమలు వెంటనే చనిపోయి జ్వరాల నియంత్రణ జరుగుతుందని వివరించారు. జ్వరాలు నమోదైన ప్రాంతాలలో ఆరు వారాలపాటు డ్రైనేజీలలో లార్వా నియంత్రణ చర్యలు, ఐఎస్ఎస్, ఫాగింగ్ వంటి పెద్ద దోమల నియంత్రణ చర్యలు ఈ ఓఆర్డి, పంచాయతీ సెక్రటరీల సహకారంతో తప్పనిసరిగా జరిగేటట్లు చూడాలని సబ్ యూనిట్ అధికారులకు తెలియజేశారు. దోమల వల్ల వచ్చే జబ్బులను నివారించడంలో సబ్ యూనిట్ అధికారి ముఖ్యపాత్ర వహించాలని సూచించారు. సబ్ యూనిట్ అధికారులు నెలవారి నివేదికలను డిఎంఓ కార్యాలయానికి అందజేశారు. అనంతరము జిల్లా మలేరియా కార్యాలయం లో ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేసి జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన సుధాకర్‌ను డిఎంఅండ్‌హెచ్ఓ, డిఎంఓ మరియు కార్యాలయ సిబ్బంది పూలమాల వేసి దుశ్యాలువా కప్పి, చిరుకానుక అందజేసి ఘనంగా సన్మానిం చారు. సుధాకర్ సేవలను సబ్ యూనిట్ అధికారులు, తోటి సిబ్బంది కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత సుధాకర్ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ మలేరియా అధికారి సత్యనారాయణ, ఆఫీస్ సూపరిండెంట్ శ్రీలత, సత్య సాయి జిల్లా ఇంచార్జ్ సహాయ మలేరియా అధికారి లక్ష్మానాయక్, ఎంపీహెచ్ఈఓ గిరిధర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల సభ్ యూనిట్ అధికారులు, సూపర్వైజర్స్, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్ డెలివరీ పరిశోధనలో పీహెచ్.డి సాధించిన జి. ఉజ్వల



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగానికి చెందిన శ్రీమతి జి.ఉజ్వల పీహెచ్.డి డాక్టరేట్ డిగ్రీ పొందినందుకు హర్షం వ్యక్తమవుతోంది. డా. కె. అనిత మార్గదర్శకత్వంలో తన పరిశోధన పూర్తిచేసిన ఆమె పరిశోధన ప్రాజెక్టు"డ్రగ్ డెలివరీ అప్లికేషన్స్ కోసం మెటల్ నానోపార్టికల్స్‌తో లోడ్ చేయబడిన పాలిమర్ మాట్రిసెస్ యొక్క ఫాబ్రికేషన్ మరియు క్యారెక్టరైజేషన్."అనే అంశంపై ఉంది. ఈ ప్రాజెక్టులో, ఆమె మెటల్ నానో కణాలను పాలిమర్ మెట్రిక్స్‌లో లోడ్ చేసి, వాటి తయారీ మరియు లక్షణాలను విశ్లేషించారు. ఈ విధానంతో ఔషధం శరీరంలో ఎంత సమర్థవంతంగా విడుదలవుతుందో పరీక్షించేందుకు ఉపయోగపడే ఆవిష్కరణలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన ఫార్మాస్యూటికల్ రంగంలో ద్రవ్యరూప ఔషధాల సరఫరాకు సహకారమిచ్చే అవకాశముంది.

## రాష్ట్ర ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ మార్పు

**– జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జి.రామసుబ్బారెడ్డి**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని రఘువీరా టవర్స్‌లోని 1వ ఫ్లోర్‌లో ఉన్న రాష్ట్ర ఉర్దూ అకాడమీ కంప్యూటర్ సెంటర్, ఉర్దూ లైబ్రరీని రాష్ట్ర అకాడమీ డైరెక్టర్/సెక్రటరి డా.మహమ్మద్ మస్తాన్ ఆదేశాల మేరకు పాత ఊరులో గాంధీ బజారులోని కెఎం సైపుల్లా కాంప్లెక్స్‌లోని 2వ ఫ్లోర్‌కు అక్టోబర్ 19న మార్చినట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.రామసుబ్బారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని నగరంలోని మైనారిటీ విద్యార్థులు గమనించాలని, వివరాల కోసం సెల్‌నెం. 8328028731, 8328075558కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## లింగ వివక్షపై అవగాహన



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** లింగ వివక్షపై యల్లనూరు మండలం తిమ్మంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న నీర్జంపల్లి గ్రామంలో గర్భిణి మహిళలకు లింగ వివక్షపై హెల్త్ సూపర్ వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు మొదటి కాన్పులో ఆడ పిల్ల కలిగిన వారు, రెండవ కాన్పులో ముందుగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకుని ఆడ పిల్ల అని తెలితే అబార్షన్లు చేయించుకుంటున్నారని, ఇది చట్ట రీత్య నేరమని, అబార్షన్ వల్ల బ్లీడింగ్‌తో రక్తస్రావం జరిగి తల్లి చనిపోయే ప్రమాదముందని తెలియజేశారు. స్కానింగ్ చేసిన, ప్రోత్సహించిన వారికి రూ.10వేలు జరిమానాతో పాటు 3 సంవత్సరాలు జైలు శిక్ష విధించబడుతుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ రాము, ఎంఎల్‌హెచ్‌పి ప్రమీలా, ఏఎన్ఎం జయలక్ష్మి, పద్మావతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వం తీసుకుందాం.. మన భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం

**– ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందితే ఆ కుటుంబానికి భరోసా తో పాటు భవిష్యత్తు సైతం బాటలు వేస్తుందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మానికి శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని మండలాల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జ్, యూని ట్, బూత్ ఇంచార్జు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం ఆదేశించిన విధంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమమును దిగ్విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, కే. ఎస్ బహావుద్దీన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఎమ్మెల్యే చేయూత ...

**– పిడి చామంతిని అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ...**



**రామగిరి మేజర్ న్యూస్:** గత రెండు సంవత్సరాల నుండి జాతీయ స్థాయి జూడో పోటీలలో పాల్గొన్న నసనకోట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించటానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ 20వేల రూపాయలు నగదును అందించి ఉదారతను చాటుకు న్నారు. శనివారం వెళ్లే పరిటాల సునీతమ్మ స్వగ్రామం వెంకటాపురంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో రాణించిన నసనకోట విద్యార్థులను పిడి చామంతిని ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ అభినందించారు. జాతీయస్థాయి జూడో పోటీలలో అక్టోబర్ 4నుండి 8వరకు గుజరాత్‌లో జరిగిన, U/14స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో 25కేజీల విభాగంలో జయసింహ రజత పథకం, 40కేజీల విభాగంలో కావ్య నాల్గవ స్థానంలో నిలిచి నసనకోట పాఠశాల కీర్తిని జాతీయస్థాయిలో మారుమ్రోగేలా చేసారు. అదేవిధంగా U/17స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో 90కేజీల విభాగంలో ముద్దుకృష్ణ బంగారు పతకాన్ని సాధించి జాతీయస్థాయిలో జమ్మూ కాశ్మీర్ లో నవంబర్ 5నుండి 8వరకు జరిగే జూడో పోటీలలో పాల్గొంటున్నాడు. 73కేజీల విభాగంలో విజయరాజు వెండి పథకాన్ని సాధించాడు. వీరితో పాటు గత రెండు సంవత్సరాల నుండి నసనకోట విద్యార్థులు తేజస్విని, మేనక, రఘురామ్ తదితరులు జాతీయస్థాయి జూడో పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి నసనకోట ప్రధాన ఉపాధ్యాయురాలు నాగరత్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం

**– జిల్లా ఎస్పీ పి.జగదీష్**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బుక్కరాయసముద్రం, శెట్టూరు, రాయదుర్గం యు.పి.ఎస్, బెళుగుప్ప పోలీసులు వేర్వేరుగా పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. 4 కేసులు నమోదు చేసి 31 మందిని అరెస్టు చేశారు. వీరి నుండి రూ 1,85,100/- నగదు స్వాధీనం చేసుకున్నారు. హెల్మెట్/ సీటు బెల్టు ధరించని వారిపై, త్రిబుల్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, డ్రంకన్ డ్రైవింగ్, తదితర రోడ్డు భద్రతా ఉల్లంఘనదారులపై మోటారు వాహనాల చట్ట ప్రకారంగా 580 కేసులు నమోదు చేశారు. రూ. 1,56,235/- లు ఫైన్స్ వేశారు. బహిరంగప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 89 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. వీటితో పాటు మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన చోదకులపై 13 కేసులు నమోదు చేశారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు మరియు అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితులు 119 మందిని తనిఖీలు చేసి ఐదుగురిని పోలీసు స్టేషన్లకు తరలించారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి 493 వాహనాలను చెక్ చేశారు. గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాలు అక్రమ రవాణా జరుగకుండా క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. అదేవిధంగా... జిల్లా వ్యాప్తంగా 169 ఏటిఎం కేంద్రాలను చెక్ చేసి భద్రతపై సమీక్షించారు.

## సభ్యత్వం ఉన్న కార్యకర్తలకే ప్రభుత్వంలో పదవులు

**– ఎమ్మెల్యే పల్లె సింధూర..**



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు కార్యకర్తల కుటుంబాలకు కొండంత భరోసాను కల్పిస్తోందని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. ఎమ్మెల్యే పల్లె సింధూర, నియోజకవర్గ ఇన్చార్జ్ పల్లె రఘునాథ్ రెడ్డి లు సభ్యత్వ నమోదు పై మండల నాయకులు కార్యకర్తలు బూత్ కన్వీనర్లు యూనిట్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. టీడీపీ సభ్యత్వం ఉంటే పార్టీలో, ప్రభుత్వంలో పదవులు వస్తాయని ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. సభ్యత్వ కార్డు ఉండి ప్రమాదశావత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. రాష్ట్రంలో పుట్టపర్తి నియోజకవర్గంలో రికార్డు స్థాయిలో టీడీపీ సభ్యత్వాలు చేసి అగ్రభాగంలో నిలిపే విధంగా పనిచేద్దామన్నారు. నియోజకవర్గంలో 60 వేల సభ్యత్వాలు తగ్గకుండా చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వం నియోజకవర్గానికి 20 కోట్లు నిధులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలకు అండగా నిలబడినవారికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి బుధవారం ఒక మండలంలో ప్రజా గ్రీవెన్స్ నిర్వహిస్తామన్నారు.

## టీటీడీ ఛైర్మన్ బిఆర్ నాయుడును కలిసిన ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర మేజర్ న్యూస్:** ఇటీవలే నూతనంగా కూటమి ప్రభుత్వం టిటిడి ఛైర్మన్ గా నియమించిన బి.ఆర్ నాయుడును స్థానిక శాసనసభ్యులు మరియు టీటీడీ పాలకమండలి సభ్యులు ఎమ్మెస్ రాజు హైదరాబాదులోని టీవీ5 కార్యాలయంలో శనివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. తొలితగా ఆయన బి.ఆర్ నాయుడుకు శాలువా కంపెనీ, పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశా రు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, గత వైసిపి ఐదేళ్ల పాలనలో భక్తుల మనోభావాలు దెబ్బతినేలా గత ప్రభుత్వం టీటీడీ వ్యవస్థను భ్రష్టు పట్టే విధంగా చేసిందని ఆయన విమర్శిం చారు. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం టీటీడీలో జరిగిన తప్పిదాలను సరిచేసి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా టీటీడీ అభివృద్ధికి కృషి చేస్తామని టిటిడి బోర్డు పాలక మండలి సభ్యులు , శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు తెలిపారు.

## పోలీసు అమర వీరుల వారోత్సవాలలో ఉత్తమ సేవలందించిన వారికి మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేత




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, :** పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 21 నుండి 31 వరకు చేపట్టిన వివిధ కార్యక్రమాలలో సేవలు అందించిన పోలీసు అధికారులు, సిబ్బంది, డాక్టర్లు, టీచర్లు మరియు విద్యార్థులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. స్మృతి పరేడ్ నిర్వహణ, ఓపెన్ హౌస్, రక్తదాన శిబిరాలు, ఉచిత మెగా మెడికల్ క్యాంపు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచనలు, వక్తృత్వపు పోటీలు, యూనిటీ రన్, క్యాండిల్ ర్యాలీ, తదితర కార్యక్రమాలు జిల్లా పోలీసుశాఖ నిర్వహించిన విషయం తెలిసిందే. వీటిల్లో వ్యాసరచన, వక్తృత్వపు పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మిగితా కార్యక్రమాల నిర్వాహణలో ఉత్తమ సేవలందించిన వారికి మెమొంటోలు, ప్రశంసాపత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, రూరల్ డీఎస్పీ టి.వెంకటేశ్వర్లు, సి.ఐ లు ధరణి కిశోర్, క్రాంతికుమార్, రాజేంద్రనాథ్ యాదవ్, శ్రీకాంత్, శాంతిలాల్, కనుమూరి సాయినాథ్, హేమంత్ కుమార్ , శేఖర్, రఘుప్రసాద్, వెంకటేష్ నాయక్, ఆర్ ఐ రాముడు, పోలీసు డాక్టర్ వెంకటేష్ ప్రసాద్ , ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్ , లక్ష్మీనారాయణ, ఆనంద్ లు జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది హోంగార్డుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి చొరవతో తీరుతున్న రైతు కష్టాలు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చెరువు కింద ఉన్న రైతుల పంట పొలాలను, హంద్రీ-నీవా కాలువను గత నెల 28న మంత్రి సవితమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగ రైతులు తమ ఆవేదనను, కష్టాలను మంత్రికి వివరించారు. మంత్రి వెంటనే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా యుద్ధ ప్రాదిపదికన శనివారం పైపులను హంద్రీ - నీవా కాలువ దగ్గరకు తీసుకోచ్చారు. హిందుపురం పార్లమెంటు తేదేపా కార్యదర్సి నీరుగంటి చంద్రా, పట్టణ అద్యక్షుడు వడ్డి సురి, రైతుల కష్టాలు తీర్చాలీ అని మంత్రి ఆదేశాలతో, రైతుల పంట పొలాలకు నీరు అందించడానికి ఈ పైపులు ఏర్పాటు చేయబోతున్నామని, పది సంవత్సరాల రైతు నీటీ కష్టాలు తీరిపోనున్నాయన్నారు, చంద్రా, సురి రైతులు, మంత్రి సవితమ్మకు ధన్యవాదాలు తెలిపారు.

# జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ఎంపికైన ధర్మవరం క్రీడాకారులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** జాతీయ సీనియర్ హాకీ పోటీలకు ధర్మవరం క్రీడాకారులు ఎంపికయ్యారు. హాకీ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 4వతేదీ నుండి 16వ తేదీ వరకు చెన్నైలో జరుగనున్న 14వ పురుషుల జాతీయ సీనియర్ హాకీ పోటీలలో పాల్గొనే హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జట్టుకు ధర్మవరం క్రీడాకారులు హరీష్, వెంకటేష్ నాయక్, రాజేష్ ఎంపికైనట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్ బందనాథం సూర్యప్రకాష్ తెలియజేశారు. జూన్ నెలలో ధర్మవరంలో జరిగిన 14వ రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల టోర్నమెంట్లో శ్రీ సత్యసాయి జిల్లా హాకీ జట్టు రెండవ స్థానం సాధించడం జరిగినది. అందులో ప్రతిభ కనబరిచి న ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర జట్టులో స్థానం సంపాదించారు. అలాగే ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రజట్టు కు కోచ్ గా శ్రీ సత్యసాయి జిల్లా క్రీడాప్రాధికార సంస్థ హాకీ కోచ్ ధర్మవరంకు చెందిన ఎస్. హస్సేన్ వ్యవహరించనున్నారు..

ఎంపికైన క్రీడాకారులకు హాకీ ఆంధ్రప్రదేశ్ వైస్ ప్రెసిడెంట్, హాకీ సత్యసాయి జిల్లా జనరల్ సెక్రటరీ,బంధనాతం సూర్య ప్రకాష్, హాకీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు. బండి వేణుగోపాల్, పల్లెం



వేణుగోపాల్ , హాకీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు బీ.వీ శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు, ఉడుముల రామచంద్ర,గౌరీ ప్రసాద్ , మహమ్మద్ అస్లాం, ట్రెజరర్ అంజన్న,జాయింట్ సెక్రెటరీ అరవింద్ గౌడ్, చంద్రశేఖర్, డైరెక్టర్లు మారుతి, ఇర్షాద్ , సీనియర్ క్రీడాకారులు ఊ కా రాఘవేంద్ర, అమునుద్దీన్ , కిరణ్ అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా జల్ది పూజ, జాతర కార్యక్రమం

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని నాగుల భావి వీధి పేరు బజారులో గల శ్రీ నాగుల బావి గంగమ్మ తల్లి శ్రీ వీర దిమ్మమ్మ శ్రీ భైరవ స్వాముల వారి జల్దీ పూజ జాతర కార్యక్రమం అత్యంత వైభవంగా గుడికట్టు పూజారులు వీర నాగప్ప నాయుడు, పెద్దలు నిర్వహించారు. అనంతరం పూజారి వీర నాగప్ప నాయుడు, పెద్దలు మాట్లాడుతూ ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన



పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి, మాత గోశాల ట్రస్ట్ చైర్మన్ నర్సింహారెడ్డి పాల్గొని గంగపూజను కూడా నిర్వహించారు అని తెలిపారు. ఈ నెల 1వ తేదీ రాత్రి 7 గంటలకు వెళ్ళవగంప కార్యక్రమంతో ప్రారంభం అయ్యిందని తెలిపారు. అనంతరం రెండవ తేదీ ఉదయం చిన్నూరు రోడ్డు వంకదగ్గర గంగపూజ అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. వందలాదిమంది భక్తాదులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి సాయంత్రం గ్రామోత్సవ కార్యక్రమాన్ని పట్టణ పురవీధులలో ఊరేగించడం జరిగిందని తెలిపారు. తొలి కార్తీక మాసం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పాల్గొని గంగపూజలు నిర్వహించారు అని తెలిపారు. అనంతరం చిన్నూరు రోడ్డు వంక దగ్గర అచ్చు ఎత్తుట, గుండు ఎత్తుట అనే కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. తదుపరి మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా అచ్చు ఎత్తుట లో ప్రతిభ కనబరిచిన మొదటి బహుమతిని 10 వేల రూపాయలు, రెండవ బహుమతి 6000 రూపాయలు, మూడవ బహుమతి 3000 రూపాయలు, అదేవిధంగా గుండు ఎత్తుట లో కూడా ప్రతిభ కనపరిచిన మొదటి బహుమతి 6000, రెండవ బహుమతి 4000 రూపాయలు, మూడవ బహుమతి 2000 రూపాయలను ముఖ్య అతిథుల చేతులమీదుగా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, ఆలయ పెద్దలు, భక్తాదులు పాల్గొన్నారు.

# వక్ఫ్ పరిరక్షణ మహాసభను విజయవంతం చేయాలి

**- శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** వక్ఫ్పరిరక్షణ మహాసభను విజయవంతం చేయాలని ఎంబీఏ పిలుపుమేరకు శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రోషన్ జమీర్ తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల తో వారు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు యం.యం.డి.ఇమామ్ ఆదేశాల మేరకు జమాత్ ఏ ఇస్లామిక్ హింద్ ఆధ్వర్యంలో నవంబర్ 3వ తేదీన విజయవాడలోని కుమ్మరి పాలెం ఈద్గా మైదానంలో సాయంత్రం 5గంటలకు జరిగే "వక్ఫ్ పరిరక్షణ మహాసభకు" ముస్లిం మైనార్టీ డెవలప్మెంట్ అసోసియేషన్ ద్వారా తమ మద్దతు తెలియజేస్తున్నామని మీడియా ద్వారా తెలిపారు. కావున శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా వున్న మసీదు మత పెద్దలు, మైనార్టీ నాయకులు, దర్గా, ఖాన్గా పెద్దలు, యం.యం




.డి.ఏ. నాయకులు, ముస్లిం ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి వక్ఫ్ పరిరక్షణ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యం.యం.డి.ఏ. నాయకులు ఖాదర్ వలి, ముంతూ, మస్తాన్ వలి, రసూల్ తదితరులు పాల్గొన్నారు

# మాట నిలబెట్టుకున్న మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో మంత్రి సవితమ్మ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకే స్నేహలత నగర్, సప్తగిరి కాలనీ నందు సిసి రోడ్లు అండ్ డ్రైనేజీలు పనులను శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్నడు లేని విధంగా గ్రామపంచాయతీ పరిధిలో వచ్చిన మూడు నెలల లోనే ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. అంతే కాకుండా వచ్చే ఐదు సంవత్సరాలలో కూడా సోమందేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు గాని డ్రైనేజీలు గాని తాగునీటి సరఫరా గాని ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని మంత్రి ఆదేశాల ప్రకారం హిందూపూర్ పార్లమెంట్ కార్యదర్శి నీరుగంటి చంద్రశేఖర్ టౌన్ అధ్యక్షుడు వడ్డే సురేష్ శరవేయంగా పనులు పూర్తి చేస్తున్నారు. అంతేకాకుండా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. కాలనీ వాసులు, నాయకులు, అభిమానులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు పార్టీ కార్యాలయంలో సమావేశం

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం 4గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు మంత్రి సవితమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు సీనియర్ టిడిపి నాయకులు కార్యకర్తలు క్లస్టర్ యూనిట్ బూత్ ఇన్చార్జిలు ఫీల్డ్ అసిస్టెంట్లు డీలర్లు ఆనిమేటర్లు అన్ని అనుబంధ కమిటీ సభ్యులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ హాజరవుతారని తెలిపారు.

# నేడు గోరంట్లకు మంత్రి ఎస్.సవితమ్మ రాక

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేడు మధ్యాహ్నం 3గంటలకు గోరంట్ల కు రాను న్నట్లుగా మండల కన్వీనర్ సోమ్మశేఖర్ పట్టణ అధ్యక్షులు కక్కల రఘునాథ్ రెడ్డి తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులతో జరిగే సమావేశానికి మంత్రి ఎస్ సవితమ్మ హాజరవుతున్నట్లువారు తెలిపారు. మండల కన్వీనర్ సోమశేఖర్, ఈ సమావేశానికి మండలం లోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు ,ఫీల్డ్ అసిస్టెంట్ లు, డీలర్ లు, యానిమేటర్లు తప్పని సరిగా హాజరు కావాలని వారు కోరారు,ప్రతి ఒక్కరూ హాజరై మంత్రి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# హోటల్ యజమానులకు కౌన్సిలింగ్

**- ఎస్సై రమేశ్ బాబు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని హోటల్, టీ స్టాల్ వ్యాపార యజమానులను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమేష్ బాబు శుక్రవారం కౌన్సి లింగ్ ఇచ్చారు. సోమవారం నుంచి ప్రతి ఒక్కరూ రాత్రి 10: 30 గంటల వరకు మాత్రమే హోటల్లును నడపాలని సూచించారు. హోటల్లో మద్యం సేవించడం అమ్మడం వంటివి చేస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

**8మంది యువకుల పై కేసు నమోదు** స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం సాయంకాలం పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పాఠశాలల దగ్గర అల్లరి, మూకలుగా తిరుగుతున్న యువకులను అందర్నీ స్థానిక స్టేషన్ కు తీసుకు వచ్చి విచారించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం వారు ప్రతి రోజూ స్కూల్ దగ్గర తిరుగు తున్నారని సమాచారం మేరకు 8మందిపై కేసు నమోదు చేయడం జరిగింది. మిగిలిన వారందరి పైన కూడా నిఘా ఉంచి ఇక పై అలా పాఠశాలల దగ్గర కనిపించిన యెడల వారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై రమేష్ బాబు హెచ్చరించారు.

# రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

**- ఇమినైజేషన్ ఆఫీసర్ డా బి నాగేంద్ర నాయక్**



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శ్రీ సత్య సాయి జిల్లా ఇమినైజేషన్ ఆఫీసర్ డాక్టర్ బి నాగేంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది. తనిఖీలో భాగంగా ఐఎల్ఆర్, డి ఫ్రీజ్ లను పరిశీలించారు. ల్యాబ్ టెక్నీషియన్ శ్రవణ్ తో ల్యాబ్ లో జరుగు పరీక్షల గురించి ఆరా తీయడం జరిగినది. వ్యాక్సినేషన్ జరిగిన మోతాదులను యూవిన్ యాప్ లో పొందుపరచాలని అలాగే వ్యాక్సినేషన్ జరుగు సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ ఎం చంద్రనాయక్, మరియు హెల్త్ సూపర్వైజర్ గిరినాథ్ రావు పాల్గొనడం జరిగినది.

# అనంతపురం ఆసుపత్రిలో పింఛన్ అందజేత



నల్లమాడ, మేజర్ న్యూస్: నల్లమాడ మండలం లోని పులగంపల్లి గ్రామపంచాయ తీ పరిధిలోని బొగ్గిటివారి కాలనీకి చెందిన జరిపిటి క్రిష్ణప్ప గత నెలలో గుండెజబ్బుతో బాధపడుతూ అనంతపురం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న విషయం తెలుసు కున్న స్థానిక సర్పంచ్ ప్రభాకరరెడ్డి, పంచా యతీ కార్యదర్శితో కలిసి సచివాలయ సాంకేతికఅధికారిణి జబిన్ తాజ్ ను అనంతపురం ఆసు పత్రికి పంపి లబ్ధిదారునికి నేరుగా ప్రభుత్వ పింఛన్ మొత్తం అందించారు. సచివాలయ ఉద్యోగి సేవానిరతను గుర్తించిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎంపిడివో రాబర్ట్ విల్సన్ లు అభినందించారు.

# నిరుపేదలకు అండగా ఎమ్మెల్యే బాలయ్య



**హిందూపురం మేజర్ న్యూస్:** నియోజకవర్గంలో నిరుపేదలకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నిత్యం అండగా ఉంటూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించడమే కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారిని స్థానిక నాయకులు ద్వారా గుర్తించి వెంటనే వారికి ఆర్థిక సహాయం అందించేవి విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని లేపాక్షి మండల పరిధిలోని పి.సడ్లపల్లి ఎస్సీ కాలనీకి చెందిన నరసింహప్ప( అప్పీరు) భార్య ఆదెమ్మ గత కొద్ది రోజుల క్రితం గర్భకోశ వ్యాధితో ఆరోగ్యం పాలై ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకోవడం స్థానిక తెలుగుదేశం నాయకుల దృష్టికి రాగా వారు వెంటనే ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయానికి తెలియజేయడం జరిగింది. అయితే నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా బాధితులకు రూ. 25,000 చెక్కును శనివారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర చేతుల మీదుగా స్థానిక తెలుగుదేశం నాయకులు మారుతి ప్రసాద్,మాజీ సర్పంచ్ కొటిపన్న, పి.అశ్వర్థ నారాయణ,కే.రవీంద్ర కుమార్ లు ఆదెమ్మకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదెమ్మ నందమూరి బాలకృష్ణ కు,స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# టిడిపి సభ్యత్వం, ప్రజలకు భరోసా



**హిందూపురం మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడుతుంద ని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందూపురం మండలం కిరికెర పంచాయతీలోని సిరికల్చర్ కాలనీలో శనివారం మాజీ సర్పంచ్ రాము ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సురేంద్ర బాబు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల కన్నా టిడిపి అమలపరుస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం పార్టీలో గుర్తింపునిస్తూ సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదానికి గురైతే అట్టివారికి ఇన్సూరెన్స్ మంజూరు చేసి వారి కుటుంబానికి ఆదుకోవడం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఓ ప్రక్క ప్రజా సంక్షేమ,మరోప్రక్క ప్రజాభివృద్ధికి పాటుపడుతున్నారు అన్నారు . అదేవిధంగా టిడిపి నాయకులు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో టిడిపి సభ్యత్వం నమోదుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన బండారు లీలావతి

**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని కర్పూరం ఫ్యాక్టరీ లో జరిగిన ఆకస్మిక సంఘటనలో కార్మికులు అస్వస్థతకు గురికావడం చాలా బాధాకరమని టీడీపీ సీనియర్ నాయకురాలు బండారు లీలావతి తెలియజేశారు. శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు బాధితులను టీడీపీ నాయకులతో కలిసి బండారు లీలావతి ఆస్పత్రికి వెళ్లి కార్మికులను పరామర్శించారు. బాధిత కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆమె తెలియజేశారు.



# భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

## - కసముద్రంలో గ్రామసభ

**అమడగూరు, మేజర్ న్యూస్:** భూ సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలో రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో జాయింట్ ఎల్ పీఎం లు ఉండే రైతులు గ్రామ సభకు హాజరై భూ సమస్యలను పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి రైతులకు పిలుపు నిచ్చారు. శనివారం మండల పరిధిలోని కసముద్రం రెవెన్యూ గ్రామంలో రీ సర్వే పూర్తయిన రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో డిప్యూటీ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుందన్నారు. ఈ గ్రామ సభలు ప్రతి ఒక్క రైతుకు తమ భూ సమస్యలు పరిష్కరించేందుకు ఈ గ్రామ సభలు ఎంతో దోహదపడ తాయన్నారు. మండలంలో ఈనెల 18 నుంచి నవంబర్ రెండో తేదీ వరకు రి సర్వే పూర్తయిన రెవెన్యూ



గ్రామంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకుని భూ సమ స్యలు పరిష్కరించ కోవాల్సిందిగా ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్వర్ రెడ్డి, వీఆర్వో హరి నాథ్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు, ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరపాలక సంస్థ పరిధిలోని ఎస్సీ మున్సిపల్ కార్మికుల తో ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని, ఉద్యోగాలు లేనివారికి నగరపాలక సమస్యల్లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నాగపాల సంస్థ కమిషనర్ నాగరాజుకు శనివారం మంచి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పేరుతో రూ.5 వేలు చెప్పుల మున్సిపల్ కార్మికులతో కొన్ని కార్మిక సంఘాలు దాదాపు 200 మంది తో వసూలు చేశారని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో మరణించిన వారి స్థానంలో వారి కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 25,000 రూ.35,000 వరకు కొన్ని కార్మిక సంఘాలు పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారని కమిషనర్ కు వివరించారు. కారుణ్య నియామకల కోసం మరణించిన పర్మనెంట్ వర్కర్ స్థానంలో కుటుంబ సభ్యులు ఉద్యోగాలు ఇప్పిస్తామని లక్ష రూపాయలు వసూలు చేసి మున్సిపాలిటీకి మచ్చ తెచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ ని కోరారు. అదేవిధంగా ఎస్సీ వర్కర్స్ యూనియన్ లో



సభ్యుడైన హర్షవర్ధన్ పై కొన్ని కార్మిక సంఘాల నాయకులు అసత్య ఆరోపణలు చేస్తూ , వ్యక్తిగతంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. వీటి అన్నిటిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాల పిల్లలకు నోటు పుస్తకాలు పంపిణీ

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పులమతి ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు, హిందూపురం పోస్ట్ ఆఫీస్‌లో హెడ్ పోస్ట్ మాస్టర్ గా విధులు నిర్వహిస్తున్న, మార్కండేయులు, తన జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు, కం బాక్స్ మరియు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ విధంగా తన జన్మదినాన్ని పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం తనకు ఎంతో సంతోషదాయకంగా ఉందని మార్కండేయులు తెలియజేశారు. తదనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, నాగవేణి, పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఎంసీ చైర్మన్, బాబు పాల్గొన్నారు.

# అరుణాచలంకు ప్రత్యేక బస్సు..

## సద్వినియోగం చేసుకోండి - డిఎం శ్రీకాంత్



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** కార్తీకమాసం పురస్క రించుకొని హిందూ పురం ఆర్టీసీ డిపో నుంచి అరుణాచ లానికి ప్రత్యేక లగ్జరీ బస్సు నడపనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు హిందూపురం నుండి బయలుదేరి సోమవారం ఉదయం నాలుగు గంటలకి అరుణా చలం చేరుకొని తిరువన్నామలై గిరి ప్రదక్షణ చేసిన అనంతరం దేవుని దర్శనం తదుపరి తిరిగి మంగళవారం ఉదయం హిందూపురానికి చేరుకుంటుందన్నారు. రాను, పోను, టిక్కెట్టు ఒక్కొరికి చార్జీలు లగ్జరీ బస్సు 1320, ఎక్స్ప్రెస్ లో 1000, ఉన్నట్లు తెలిపారు. మరొక బస్సు ఎక్స్ప్రెస్, ఈ కార్తీకమాసంలో కోటిలింగాలు, ఇషా టెంపుల్, మరియు త్రిలింగ దర్శనం, పై తెలిపిన దైవ దర్శనముల కొరకు బస్సు హిందూపు రం నుండి నడపబడునని పేర్కొన్నారు. మరిన్ని వివరాల సమాచారం కోసం 73828613080 కానీ 7382863007 సంప్రదించాలని కోరారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన ప్రవల్లిక



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొడవాండ్లపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థిని ప్రవళిక రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు శంకర్ రెడ్డి తెలిపారు. 30వ తేదీన ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహిం చిన అండర్ -14 బాలిక విభాగంలో పాఠశాల విద్యార్థిని ప్రవల్లిక ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీల కు ఎంపిక కావడం అభినందనీయమని పాఠశాల కమిటీ చైర్మన్ లింగమయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తెలిపారు.

# భవ్య శరణ్యకు రెండు పతకాలు




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా వ్యాసరచనలు, వక్తృత్వపు పోటీలలో మా కుమార్తె అయినటువంటి భవ్య శరణ్యకు రెండు ప్రైజు ల్లు రావడం అయినది. జిల్లా ఎస్పీ పి.జగదీష్ చేతుల మీదుగా మెమొంటోస్ అందుకున్న మా కూతురు భవ్య శరణ్య కు రెండు మెడల్స్ దక్కాయి.

# బీసీ బిడ్డల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం..

## - బీసీ హాస్టల్ మరమ్మతులకు రూ.20కోట్లు - మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా బీసీ బిడ్డల అభ్యున్నతి ధ్యేయంగా ముందుకు వెళుతున్నటువంటి ప్రభుత్వం తమ ప్రభుత్వం అని బీసీ సంక్షేమ శాఖ చేనేత జోలి టెక్స్టైల్ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడుతూ 11 నెలల డైట్ బిల్లులు కూడా ఇవ్వలేని మూర్ఖుడు జగన్ రెడ్డయితే, అధికారంలోకి రాగానే బీసీ హాస్టళ్లు, రెసిడెన్సియళ్ల స్కూళ్ల మరమ్మతులకు రూ.20 కోట్లు, బకాయి ఉన్న డైట్ బిల్లులను చెల్లించిన ఘనత సీఎం చంద్రబాబుదని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత కొనియాడారు. బీసీ బిడ్డలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, వారి అభ్యున్నతే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు. పెనుకొండ మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ కళాశాల హాస్టల్ శాశ్వత భవనాన్ని ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ప్రసంగించారు. నాణ్యమైన విద్యతో పాటు భోజనం కూడా అందిస్తున్నామని, విద్యార్థులంతా మెరుగైన ఫలితాలు తీసుకురాలని కోరారు. నా ఎస్సీలు నా ఎస్టీలు నా బీసీలు అని కబుర్లు చెప్పిన జగన్ రెడ్డి అన్ని హాస్టళ్లను గాలికొదిలేశారని మంత్రి మండిపడ్డారు. 11 నెలల డైట్ బిల్లు కూడా ఇవ్వని మూర్ఖుడు జగన్ రెడ్డి అని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి హాస్టల్ సమస్యలపై ఆయనకు వివరించగా తక్షణ మరమ్మతులకు రూ.10 కోట్లు కావాలని కోరగా, రూ.20కోట్లను సీఎం చంద్రబాబు మంజూరు చేశారని కొనియాడారు. బీసీ బిడ్డల పట్ల తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధికి నిదర్శమన్నారు.




డైట్ బిల్లులు సైతం ఆగస్టు వరకు సీఎం క్లియర్ చేశారన్నారు. పెనుకొండ నియోజక వర్గంలోని రొద్దం-1 ఎంజేపీ స్కూళ్ల కోసం రూ. 22.50 కోట్లను మంజూరు చేశారన్నారు. త్వరలో సోమందేపల్లి బాలిక రెసిడెన్షియల్ స్కూల్ ను ప్రారంభించనున్నామని మంత్రి వెల్లడించారు. పెనుకొండలో ఉన్న బీసీ బాలిక వసతి గృహానికి సైతం త్వరలో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు.

**రూ.6కోట్లతో టీటీడీ కల్యాణ మండపం నిర్మాణం :** పెనుకొండలో టీటీడీ కల్యాణమండపం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. రూ.6కోట్లతో కల్యాణమండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. త్వరలోనే కళ్యాణ మండపం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ ఆనందరావు, టీడీపీ నాయకులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# 4న జిల్లా ఇన్చార్జి మంత్రి పుట్టపర్తికి రాక..

## - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఈనెల 4 వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ జిల్లా అభివృద్ధి సమావేశంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు.. నూతన ప్రభుత్వం ఏర్పడిన గత ఐదు నెలల కాలంలో జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి మీ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి నివేదికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో మీకోసం సమావేశ మందిరంలో ఈనెల 4న జిల్లా అభివృద్ధిపై జరిగే సమావేశంపై ముందస్తు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ సారథి, పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, సిపిఓ విజయ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు.

ఇన్చార్జ్ మంత్రిగా తొలిసారి జిల్లాకు విచ్చేస్తున్న మంత్రి పర్యటనను ఆయా శాఖ అధికారులు బాధ్యతాయుతంగా అప్పగించిన పనులను పూర్తి చేసి సమన్వయ సహకారాలతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన, రెవెన్యూ ,గ్రామీణ అభివృద్ధి సంక్షేమ శాఖలు ,పంచాయతీ, మున్సిపల్ తదితర శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని సంబంధిత ప్రజా ప్రతినిధు లందరికీ సమాచారం అందజేసి ఆహ్వానించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రోటోకాల్ కచ్చితంగా అమలు చేయాలని, ఆయా శాఖల అధికారులకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. హెచ్ఎన్ఎస్ఎస్, హెచ్ఎల్సి, త్రాగునీటి సమస్య, పల్లె పండగ, విశ్వకర్మ, ఫ్రీ హెూల్డ్ వెరిఫికేషన్, డ్రిప్ ఇరిగేషన్, పొలం పిలుస్తుంది, ఎన్టీఆర్ హౌసింగ్, పట్టు పరిశ్రమ మొదలైన కార్యక్రమాలపై నివేదికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆగస్టులో జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా ఇచ్చిన హామీలు వాటి అమలు, వివిధ శాఖలకు సంబంధించిన హెచ్ఓడి లందరూ సమీక్ష సమావేశాలకు నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల హెచ్ ఓ డి లు హాజరయ్యారు. సమావేశము అనంతరం కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లాకు సంబంధించిన మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ తో పాటు హిందూ పురం పార్లమెంటు సభ్యులు బి.కె పార్థసారథి, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు.

# గుంతల రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : మాజీ ఎమ్మెల్సీ గుండుమల

మడకశిర, మేజర్ న్యూస్: గుంతలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దాలని మాజీ ఎమ్మెల్సీ గుండు మల తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలో వైబిహళ్లి రోడ్డు లో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో గుండుమల ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ,గత వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందలేదని, ప్రధానంగా రోడ్లు గుంతల మయమై అనేక ప్రమాదాలు చోటుచేసుకుని అనేకమంది రోడ్డు ప్రమాదాలలో మరణించారని, అదేవిధంగా అనేకమంది గాయాల పాలయ్యారన్నారు. గతంలో రోడ్ల మరమ్మతులు పట్టించుకోని వైసీపీ ప్రభుత్వం గుంతల మయమైన రోడ్లలో ప్రజలు



చాలా ఇబ్బందులకు గురయ్యారన్నారు.. కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చే జనవరి లోపల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రోడ్లలో గుంతలు లేకుండా చేసి ప్రజలకు ప్రయాణం సాఫీగా జరిగే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమాశంకర్, బలరాం, రమేష్, వెంకట లక్ష్మమ్మ, కన్వీనర్ దాసి రెడ్డి, క్లస్టర్ ఇంచార్జిలు. నాగరాజు, నరేష్ కన్నా, రఘురాం, మాజీ కౌన్సిలర్లు నాగరాజు, డాక్టర్ సెల్ కృష్ణమూర్తి, తెలుగు యువత తిమ్మరాజు, బాబు, గంగాధర్, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, గుడిబండ,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,



# ఖాద్రీశుడి దర్శనానికి పోటెత్తిన భక్తులు

కదిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మినరసింహస్వామి దర్శనం కోసం భక్తాదులు పోటెత్తారు. దపావళి పండుగ ముగియడం, కార్తీక మాసం ప్రారంభం కావడంతో స్వామి వారి దర్శనం కోసం భక్తులు తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో క్రిక్కిరిశాయి. జిల్లాలోని భక్తులతో పాటు కర్నాటక రాష్ట్రం నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ఆవరణ అంతా గోవిందు నామస్మరణలతో మారుమ్రోగింది. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించిమొక్కులు తీర్చుకొన్నారు. మహిళా భక్తులు స్వామి వారి ధ్వజ స్తంభం ముందు ప్రమిదలు వెలగించి మొక్కులు తీర్చుకొన్నారు. ఆలయ ఈఓ శ్రీనివాసరెడ్డి, అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. భక్తులకు నిత్యాన్నదాన సత్రం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# తెలుగు వారి భవిష్యత్యే తెలుగుదేశం పార్టీ..

**– టిడిపి సభ్యత్వం తీసుకుందాం... మన భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం.. – టిడిపి జిల్లా అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప**



**హిందూపురం మేజర్ న్యూస్:** తెలుగువారి భవిష్యత్తు తెలుగుదేశం పార్టీ ,టిడిపి సభ్యత్వం తీసుకుందాం... మన భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం ...అని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లకుంట అంజినప్ప పేర్కొన్నారు. కదిరి నియోజకవర్గం కదిరి పట్టణంలో శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం ఈ కార్యక్రమం లో శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్, బూత్ ఇంచార్జ్లు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశించిన విధంగా రూ .1,00,000 తో శాశ్వత సభ్యత్వం, రూ.100 చెల్లించి సాధారణ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ప్రమాద బీమా, తక్షణ సహాయం పదివేల రూపాయలు లబ్ది పొందే అవకాశం కల్పిస్తున్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమమును దిగ్విజయం చేయగలరని మరీ మరీ కోరుకుంటూన్నాను అని తెలిపారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం' మిషన్ పాట్ హెూల్ ఫ్రీ' గుంతల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా తనకల్లు మండలంలో రోడ్డు రిపేర్ పనుల్లో భాగంగా కొక్కంటి క్రాస్ నుంచి అమడగురు రోడ్డు కు రోడ్డు రిపేర్ పనులను కందికుంట వెంకటప్రసాద్ తో పాటు కొల్లకుంట అంజినప్ప పాల్గొనడం జరిగింది. ఆర్ఎండి అధికారులు,తనకల్లు మండలం ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భిక్షాటనతో మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన





**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ నందు విధులు నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు 2020 సంవత్సరం నుండి ప్రతి నెల ఏదో ఒక సాంకేతిక కారణాల నెపంతో ప్రస్తుతం 2024 అక్టోబర్ నెల వరకు నాలుగు సంవత్సరాలుగా కార్మికుల వేతనాలలో కోతలు విధింపబడుతున్నాయని అదేవిధంగా ఎన్.ఎం.ఆర్ మరియు అదనపు కార్మికులైన (మలేరియా, కోవిడ్, గార్బేజ్,), క్లాప్ ఆటో కార్మికులతో గత మూడు నెలలుగా కండలు కరిగేలా ఎముకలు అరిగేలా పనిచేయించుకొని ఇప్పటికీ పాలకవర్గం, అధికారులు జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పండుగలు వచ్చినా కూడా వారి కుటుంబ సభ్యులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని సిఐటియు ఒకటవ నగర ప్రధాన కార్యదర్శి వై. వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. నాగభూషణ జిల్లా అధ్యక్షులు ఎటిఎం. నాగరాజు హాజరై మాట్లాడుతూ దీనికి కారణమైన సంబంధిత అధికారులు మరియు కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలు తీసుకొని ఆ స్థానంలో అనుభవజ్ఞులైన వారిని నియమించమంటే మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ విష్ణుమూర్తి ఇతర కార్మిక సంఘాలతో మమేకమై ఆ కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలు తీసుకోకపోగా అతనిని అదే స్థానంలో కూర్చోమని చెప్పడం చూస్తుంటే హెల్త్ ఆఫీసర్ అవినీతి పరాకాష్టకు చేరిందని, కార్మికుల సమస్యల పట్ల అశ్రద్ధ వహిస్తున్నారని అన్నదమ్ములుగా ఉన్న కార్మికుల మధ్య మంటలు రాజేస్తూ చలిగాపుకునే పద్ధతిలో వ్యవహరిస్తున్నాడని మాట్లాడడం జరిగింది. అనంతరం వేతనాలు బకాయి ఉన్న 26 మంది కార్మికులతో కలిసి కుండ మూకట్లతో మున్సిపల్ కార్యాలయం మరియు బయట షాపుల వద్ద భిక్షాటన చేయడం జరిగింది. కా తమ ఆవేదన వ్యక్తం చేసుకోవడానికి మున్సిపల్ ఆఫీస్ కి వస్తే మా సమస్య గురించి ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోలేదని, ఇదేవిధంగా లికార్మికుల సమస్యల పట్ల అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే దశలవారీగా ఆందోళన పోరాటాలు చేపట్టి, మెరుపు సమ్మెలు చేస్తూ, నిరవధిక సమ్మెలో కూడా వెళ్లడానికి వెనకాడబోమని డిమాండ్ చేస్తూ మాట్లాడడం జరిగిందిలి. ఈ కార్యక్రమంలో సిఐటియు రెండవ నగర అధ్యక్షులు యం.గురురాజా, మున్సిపల్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. లక్ష్మీనారాయణ, జిల్లా కోశాధికారి బత్తల. ఆదినారాయణ, నగర అధ్యక్ష కార్యదర్శులు బండారు. ఎర్రి స్వామి, సాకే. తిరుమలేశు, ఉపాధ్యక్షులు యం.శేషేంద్ర కుమార్, నగర కోశాధికారి యం.లక్ష్మీనరసమ్మ, నగర మహిళా కన్వీనర్ మంత్రి. వరలక్ష్మి, కమిటీ సభ్యులు శ్రీనివాసమూర్తి, కుళ్లాయప్ప, శీనా, చలపతి, నాగేంద్ర, మంజుల, రాఘవేంద్ర ప్రసాద్, నల్లప్ప, పెన్నోబులేసు, యం.ఎర్రిస్వామి, రవి,కుమార్, ప్రభాకర్, నారాయణస్వామి, శంకర్ మరియు రెగ్యులర్ యూనియన్ నగర కార్యదర్శి ఎల్. ముత్తరాజు, కోశాధికారి నారాయణస్వామి కమిటీ సభ్యులు ఆనంద్ కోవిడ్, మలేరియా, గార్బేజ్, కార్మికులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ కేంద్రంపై పోలీసుల దాడులు



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నాటు సారా తయారీ కేంద్రంపై దాడులను నిర్వహించినట్లు అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ సత్యనారాయణ తెలిపారు. అనంతపురము ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన పరిధిలో గల ఆత్మకూరు మండలం వేపచెర్ల ఎగువ తాండ నందు నాటు సారా పై దాడులు నిర్వహించి నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 240 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేయడం జరిగింది. నాటు సారా తయారీదారులను కనుగొనుటకు విచారణ సాగుతోంది. ఈ దాడుల్లో ఎస్సై కృష్ణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శివ, విజయభాస్కర్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అనంతపురం, రాప్తాడు, ఆత్మకూరు మరియు కూడేరు మండలాల్లో ఎక్కడైనా నాటు సారా తయారు చేసినట్లుగానీ, రవాణా చేసినట్టుగానీ, అమ్మినట్టుగానీ తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారిపై పి.డి. యాక్టు కేసులు నమోదు చేయడం జరుగుతుంది. పై నాలుగు మండలాల్లో ఎక్కడైనా కర్ణాటక మద్యం గాని, బెల్ట్ షాపులు గాని మరియు నాటు సారా పై సమాచారం 9440902552 కు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

# నాగార్జున యూనివర్శిటి దూర విద్య పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌ను అరికట్టాలి

**– ఎస్సీ,ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లాలోనాగార్జున యూనివర్శిటి నిర్వహిస్తున్న యూజీ,పీజీ పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్‌ను అరికట్టాలని ఎస్సీ,ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు ప్రసాద్, ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చిరంజీవిలు డిమాండ్ చేశారు. శనివారం వారు నగరంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాగార్జున యూనివర్శిటిలో విద్యార్థుల నుంచి యూజీ,పీజీ అడ్మిషన్లు నిర్వహించి వేలాది రూపాయిలు వసూలు చేసూ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌ను ప్రోత్సహిస్తున్నారన్నారు. యథేచ్ఛగా పుస్తకాలు పెట్టి విద్యార్థులతో పరీక్షలు రాయిస్తున్నారని, దీని వల్ల రెగ్యులర్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే అనంతపురము, గుంతకల్లు పరీక్ష కేంద్రాలను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రామాంజినేయులు, అప్ప కమిటి నాయకులు మద్దెల చెరువు వెంకీ, తిరుమలేష్, నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లుల పెంపు ఉపసంహరించాలి : సిపిఐ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ వినియోగదా రులపై అదనపు భారం పడేలా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లుల పెంపకాన్ని ప్రకటించిందని ప్రజల ఇబ్బందులను గుర్తించి దానిని ఉపసంహరించుకోవాలని శనివారం సిపిఐ నాయకులు కోరారు. గత వైకాపా పాలనలో ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా విద్యులు పెంచి ప్రజలపై అదనపు భారం మోపారంటూ ఆందోళనలో చేపట్టిన కూటమి నాయకులు అధికారం పొందాక ఐదు నెలలలోనే రాష్ట్ర ప్రజలపై 6,072 కోట్ల రూపాయల అదనపు భారం పడేలా విద్యుత్ బిల్లును పెంచాలని నిర్ణయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను గురించి ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, నాయకులు రామకృష్ణ, రాధాకృష్ణ, చెన్నప్ప, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురము జిల్లా నూతన కమిటి ఎన్నిక

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురము జిల్లా నూతన కమిటి ఎన్నిక సమావేశం శనివారం నగరంలోని ఎన్జీవో హెూమ్‌లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ఎస్ వ్యవస్థపక అధ్యక్షులు బుంగా సంజయ్ మాదిగ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ హాజరై మాట్లాడారు.ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును వెంటనే రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయాలని వారు కోరారు. వర్గీకరణ ద్వారానే మాదిగ విద్యార్థులకు విద్య,ఉద్యోగాల్లో మెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాదిగలకు నమ్మకం ఉందని తెలిపారు. మాదిగలు తమ సమస్యలు, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మార్పీఎస్ఎస్ అనంతపురము జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఎస్. దస్తగిరి, గౌరవ సలహాదారుడు తిరుమలేషు మధు, జిల్లా అధ్యక్షుడిగా చలపతి, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, కార్యదర్శి శంకర్, కో ఆర్డినేటర్‌గా జయరాముడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామన్న, జనరల్ కో ఆర్డినేటర్ వెంకటేష్, యువసేన అధ్యక్షులుగా అరవింద్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మినారాయణ, వర్కింగ్ సెక్రటరి జనార్దన్, జిల్లా జనరల్ కార్యదర్శిగా లక్ష్మన్న, జనరల్ సెక్రటరిగా సురేష్, కోశాధికారిగా బి.ఓబేలసు, ట్రెజరిగా కె.నారాయణను ఎన్నుకున్నారు.





## మున్సిపల్ టీచర్ల సీనియారిటీ - వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించండి : ఎస్టీయు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** మున్సిపల్ టీచర్ల ప్రమోషన్ల ప్రక్రియలో భాగంగా సీనియారిటీ, వేకెన్సీలలో నెలకొన్న అసంబద్ధాలను తొలగించాలని ఎస్టియు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు జిల్లా విద్యాశాఖ కార్యాలయం సూపరిండెంట్ ఆదినారాయణ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్టియు అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి రామాంజనేయులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలోని మున్సిపాలిటీలకు, అనంతపురం నగరపాలక సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాను విడివిడిగా విడుదల చేశారని, సీనియారిటీ జాబితాపై అభ్యంతరాలను ఉపాధ్యాయులు ఇదివరకే సమర్పించడం జరిగిందని వాటిని పరిశీలించి అందరినీ సీనియార్టీ జాబితాలో వారి అర్హతల మేరకు పొందుపరచాలని డిమాండ్ చేశారు. సీనియారిటీ జాబితాపై ఉన్న అభ్యంతరాలను పరిశీలించి పకడ్బందీగా పదోన్నతులు నిర్వహించాలన్నారు. పదవీ విరమణ చేసిన వారు పక్క జిల్లాకు బదిలీ అయిన వారిని సీనియారిటీ జాబితా నుండి తొలగించి అర్హులకు జాబితాలో పొందుపరచాలని తెలిపారు. అభ్యంతరాలను కూలంకుషంగా పరిశీలించినమీదటనే తుది జాబితా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు సీనియర్ నాయకులు అజయ్ కుమార్ సత్యసాయి జిల్లా ఎస్టియు నాయకులు సుధాకర్, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్ సురేష్ కుమార్ నగర నాయకులు రాజన్న రమేష్ రామకృష్ణ, మల్లికార్జున, నరసింహులు నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత అన్నదాన సత్రానికి వంట సామగ్రి అందజేత



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం నాటికి పేదలకు ఉచిత అన్న దానం చేయు కార్యక్రమంనకు 107వ రోజుకి చేరుకుంది. సుమారు 35వేల మందికి ఇప్పటిదాకా ఆ సంస్థ ఆధ్వర్యంలో అన్నసంతర్పణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు స్పందించి సేవాకర్తలు ఈవెన్టి వైష్ణవి హాస్పిటల్ హిందూపురం వాస్తవ్యులు డాక్టర్ అనిల్ కుమార్ వంట వండడానికి కావలసిన రెండు కుక్కర్లను, ఒక స్టవ్వును సుమారు రూ.25 వేల వంట వస్తువులను ఇవ్వడం జరిగిందని సద్గురు శ్రీ యోగి నారాయణ సేవా సమితి ప్రెసిడెంట్ రవిశంకర్ కు పేర్కొన్నారు. అలాగే కోలార్ పూలు మార్కెట్ సుగుటూరు వరదప్ప నాలుగు బియ్యం ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సద్గురు శ్రీ యోగి నారాయణ సేవాసమితి ప్రెసిడెంట్ రవిశంకర్, డాక్టర్ లిఖిత, అనిల్ కుమార్, ఎస్ఆర్ మహేష్ కుమార్, నాగరాజు, గొల్లన్న, సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుడిని పరామర్శించిన టీడీపీ నాయకుడు



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం కమ్మ వారిపల్లి పంచాయతీ యర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త, తన మిత్రుడైన గొల్ల శ్రీరాములు గత ఆరునెలల నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ బసవ తారకం క్యాన్సర్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవడం జరిగింది. చికిత్స అనంతరం తన స్వగృహానికి వచ్చాడని తెలుసుకొని వెళ్లి పరామర్శించారు. అన్ని రకాలుగా అండగా ఉంటామని, హామీ ఇస్తూ తాత్కాలిక ఖర్చుల నిమిత్తం రూ.10వేలు ఆర్థిక సాయం అందించి, సమస్యను మంత్రి సవిత దృష్టికి కూడా తీసుకెళుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పచ్చా అశోక్‌తో పాటుగా, గుమయ్యగారి పల్లి హరి, వృషభ, యర్రయ్యగారిపల్లి నేసే జయరాం, కురుభ సురేష్, నేసే గంగాధర్, గొల్ల నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బోర్డర్ పోలీస్ స్టేషన్లలో
# నేరాల నియంత్రణకు జాగ్రత్తలు తీసుకోండి : ఎస్పీ



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఉన్న బార్డర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అన్ని నేరాల నియంత్రణ కట్టడికి చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వి రత్న ఆదేశించారు. జిల్లా ఎస్పీ చాంబర్లో బోర్డర్ పోలీస్ స్టేషన్లో సిఐలు ఎస్ఎస్ఐలతో బోర్డర్ పోలీస్ స్టేషన్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జూమ్ కాన్ఫరెన్స్ జిల్లా ఎస్పీ వి రత్న క్రైమ్ రివ్యూ నిర్వహించారు. ఎలాంటి నేరాలు నమోదవుతున్నాయి, వాటి పురోగతి పై రివ్యూ చేశారు. అదేవిధంగా సిబ్బంది యొక్క పనితీరు స్టేషనులకు కావలసిన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రైమ్ రేట్ నియంత్రణకు అన్ని చర్యలు తీసుకోవాలని, బార్డర్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యక లాపాలు అక్రమ రవాణాలు జరగకుండా గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రధానంగా జూదం గంజాయి, అక్రమ లిక్కర్ కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సర్కిల్ పరిధిలో ఫ్యాక్షన్ గ్రామాలు అక్కడ నెలకొన్నటువంటి పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. మహిళా పోలీసులను తరచూ గ్రామాలకు సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. బార్డర్ పరిధిలో పూర్తిగా నేరాల కట్టడికి అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్లో ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, డిసిఆర్బి సిఐ శ్రీనివాసులు, సోషల్ మీడియా సిఐ తిమ్మారెడ్డి, ఆర్ఐ వలి పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం : ఆలూరు సాంబశివారెడ్డి
### - మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం





**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో ఎంపీటీసీ సునీతమ్మ భర్త వైఎస్ఆర్సిపి నాయకుడు యం. రామాంజనేయులు గత కొద్ది నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు.పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలకు, నాయకులకు పార్టీ అండగా ఉంటుందని అనంతపురం వైఎస్సార్సీపీ నేత ఆలూరు సాంబ శివారెడ్డి అన్నారు. మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ తన వంతుగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు.అనంతరం పార్టీ కార్యకర్త ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి భరోసా కల్పించారు.ఈసందర్భంగా ఆలూరు సాంబ శివారెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ నాయకులకు కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి,సర్పంచ్ శ్యామలమ్మ,ప్రతాప్ రెడ్డి, నారాయన రెడ్డి, అమరనాథ్ రెడ్డి,రంగారెడ్డి,పెద్దిరెడ్డి ,మోహన్ రెడ్డి,దివాకర్ రెడ్డి,రవింద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూఏ సమీక్షా సమావేశం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలులో శనివారం జేఎన్టీయూఏ అనుబంధ ఫార్మా.డి. కళాశాలల ప్రిన్సిపాల్ తో ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశం లో ఉపకులపతి మాట్లాడుతూ.. అకాడమిక్, రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్, ఇనిషియేటివ్స్, ఎగ్జామినేషన్ ప్రాసెస్ మరియు ఇతర సంబంధిత అంశాలపైన చర్చించారు. యూనివర్సిటీ అడిగిన ప్రతి సమాచారాన్ని ఖచ్చితంగా క్రమం తప్పకుండా పంపించాలని తెలిపారు. అదే విధంగా ఫార్మా.డి. కోర్సులో యూనివర్సిటీ తరపున గోల్డ్ మెడల్స్ ఇవ్వాలనే ప్రతిపాదనను పరిశీలిస్తామని హామీ ఉపకులపతి ఇచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఫార్మా. డి. అనుబంధ కళాశాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## అండర్ 19 రాష్ట్రస్థాయి జట్టుకు
# తాడిపత్రి క్రీడాకారుడు ఎంపిక



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రికి చెందిన జయంత్ కృష్ణ U-19 రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికైనట్లు కోచ్ భార్గవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 6 నుంచి మంగళగిరిలో జరిగే కూచ్ బీహార్ ట్రోఫీ లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. క్రీడాకారుడు జయంత్ కృష్ణ రాష్ట్ర స్థాయి ఎంపిక పట్ల ఏటీఎల్ లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి, సీనియర్ క్రీడాకారులు, క్రికెట్ కోచ్ భార్గవ్ హర్షం వ్యక్తం చేశారు.

# టీటీడీ చైర్మన్ బి.ఆర్.నాయుడుని కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

## - హైదరాబాద్‌లోని టీవీ-5 కార్యాలయానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన దగ్గుపాటి

## - టీటీడీ పాలక మండలి సభ్యుడు ఎంఎస్ రాజును కలిసిన దగ్గుపాటి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానంలో జరుగుతున్న కార్యకలపాల్లో విమర్శలకు తావు లేకుండా.. వివాదాలను రూపు మాపే విధంగా నూతన పాలక మండలి పని చేస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. టీటీడీ నూతన ఛైర్మన్ బి.ఆర్. నాయడుకు ఎమ్మెల్యే దగ్గుపాటి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని టీవీ-5 కార్యాలయానికి వెళ్లి బి.ఆర్.నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలు మీద ఇరువురు చర్చించుకున్నారు. చాలా రోజుల తర్వాత టీటీడీ ఒక మంచి వ్యక్తి చేతుల్లోకి వెళ్లిందని దగ్గుపాటి వ్యాఖ్యానించారు. ఇప్పటికే లడ్డూ కల్తీతో పాటు ఇతర అనేక వివాదాలు టీటీడీని చుట్టుమట్టాయని.. వీటిన్నింటికీ త్వరలోనే ఫుల్ స్టాప్ పడుతుందన్నారు. బిఆర్ లాంటి ఉన్నతమైన వ్యక్తికి ఛైర్మన్ పదవి రావడం పై హర్షం వ్యక్తమవుతోందన్నారు. మరోవైపు టీటీడీ పాలక మండలి సభ్యుడిగా నియమింపబడిన ఎంఎస్ రాజును కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి కలిశారు. నాకు సన్నిహితుడిగా ఉన్న రాజుకు ఈ పదవి రావడం సంతోషంగా ఉందన్నారు. టీటీడీకి ఉన్న గౌరవాన్ని పెంచే



విధంగా, భక్తుల ఇబ్బందులు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకోవాలని రాజును ఎమ్మెల్యే దగ్గుపాటి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిడిపి నాయకుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూలో బోధన సిబ్బంది బదిలీలు..

## పులివెందుల ప్రిన్సిపాల్‌గా ఆచార్య. డి. విష్ణు వర్ధన్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జెఎన్ టియూ అనంతపురం విశ్వవిద్యాలయములో పలువురు బోధనా సిబ్బందిని బదిలిలు చేస్తూ ఇంచార్జీ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శనరావు ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఉత్తర్యులు జారీ చేశారు. ఆచార్య ఆర్. పద్మ సువర్ణ ని స్పాన్సర్డ్ రీసర్చ్ డైరెక్టర్ విభాగం నుండి ఐక్యూ ఏసి డైరెక్టర్ గా నియమించారు. ఆచార్య బి. ఈశ్వర్ రెడ్డి డైరెక్టర్ సాఫ్ట్ వేర్ డెవలప్మెంట్ విభాగం నుండి స్పాన్సర్డ్ రీసర్చ్ డైరెక్టర్ గా నియమించారు. ఆచార్య సురేష్ బాబు ప్రస్తుతం అడ్మిషన్ డైరెక్టర్ అదనంగా సాఫ్ట్ వేర్ డెవలప్ మెంట్ డైరెక్టర్ గా ఇచ్చారు. పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఇ. అరుణ కాంతి ని అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేశారు. ఆచార్య. డి. విష్ణు వర్ధన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ ఆచార్యులను పులివెందుల కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించారు.

# అర్బన్ నియోజకవర్గంలో గుంతల రహిత ఏపీ కార్యక్రమం ప్రారంభం

## - ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో రుద్రంపేటలో గుంతలు పూడ్చివేత

## - ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్న టీడీపీ నాయకులు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గుంతలు పడ్డ రహదారులను పూడ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిధులు విడుదల చేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అర్బన్ నియోజకవర్గ టీడీపీ నాయకులు అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ పాత్ హోల్స్ ఫ్రీ ఏపీ కార్యక్రమం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ప్రారంభమైంది. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో రుద్రంపేటలో రోడ్లపై ఉన్న గంతలను పూడ్చి వేసే కార్యక్రమాన్ని టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారామ్, రుద్రంపేట టిడిపి నాయకులు ప్రారంభించారు. రుద్రంపేటతో పాటు పలు ప్రాంతాల్లో గుంతలు పడ్డ రహదారులను గుర్తించి.. ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాలతో ప్రతిపాదనలు పంపారు. ఈ నేపథ్యంలో పలు రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. ఇందులో రుద్రంపేట రహదారి కూడా ఉంది. దీంతో ఎమ్మెల్యే దగ్గుపాటి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈసందర్భంగా టీడీపీ నేతలు మాట్లాడుతూ.. గతంలో గుంతలు పడ్డ రోడ్లతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించి



రోడ్లు మరమ్మతులు చేస్తుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలు ఆంధ్రప్రదేశ్ కు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్న ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రుద్రంపేట టిడిపి నాయకులు భక్తవత్సలం నాయుడు, ఈడిగ నాగభూషణం, బోయపాటి బాలప్ప, రుద్రంపేట టిడిపి అధ్యక్షుడు ఎస్ఎంభాష, కరణం ప్రతాప్ టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.